ఇది ప్రజల ఆకాంక్షల బడ్జెట్ ఎంపీ వేమిరెడ్డి

కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పూర్తిస్థాయి బడ్జెట్ అద్భుతంగా ఉంది

అభివృద్ధి, సంక్షేమంతోపాటు హామీల అమలుకు బడ్జెట్‌లో ప్రాధాన్యత

నెల్లూరు రూరల్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రవేశపెట్టిన 2025 - 26 పూర్తిస్థాయి బడ్జెట్ అన్ని వర్గాల ఆకాంక్షలను ప్రతిబింబిస్తోందని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర పునఃనిర్మాణం దిశగా రూ.3.22 లక్షల కోట్లతో అభివృద్ధి, సంక్షేమమే ఎజెండాగా బడ్జెట్ కేటాయింపులు కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం పథకాలకు భారీ కేటాయింపులు చేయడం సంతోషదగ్గ విషయమన్నారు. వ్యవసాయశాఖ బడ్జెట్ రూ.48,340 కోట్లు కేటాయించడం ద్వారా ఇది రైతు పక్షపాత ప్రభుత్వమని నిరూపించిందన్నారు. వ్యవసాయంపై ప్రధానంగా ఆధారపడిన నెల్లూరు జిల్లాలో లక్షలాదిమంది రైతులకు ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని సస్యశ్యామలంగా మార్చేలా జలవనరుల శాఖకు రూ.18,020 కోట్లు అధిక కేటాయింపులు చేయడం హర్షించదగ్గ విషయమని ప్రస్తావించారు. బీసీల సంక్షేమానికి సబ్ ప్లాన్ ద్వారా బడ్జెట్ లో 23,260 కేటాయించడం సంతోషంగా ఉందన్నారు. అలాగే ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాల అభివృద్ధికి బాటలు వేశారని, ఆరోగ్యశాఖకు రూ. 19,265 కోట్లు, పాఠశాల విద్యకు రూ. 31,806 కోట్లు, పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధికి రూ.18,848 కోట్లు, పురపాలన శాఖకు బడ్జెట్‌లో రూ.13,862 కోట్లతో ప్రాధాన్యత ఇచ్చారని అన్నారు. అభివృద్ధి ఫలాలు అందరికీ అందేలా కేటాయింపులు చేయడం కూటమి ప్రభుత్వానికే సాధ్యమైందని కొనియాడారు.

ఆంధ్రప్రదేశ్ గతినే మార్చే అద్భుతమైన బడ్జెట్

కోవూరు ఫిబ్రవరి 28 ప్రభాతవార్త : తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2025-26 బడ్జెట్‌లో అభివృద్ధి, సంక్షేమంతో పాటు హామీల అమలుకు అధిక ప్రధాన్యత ఇచ్చారని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యవసాయ రంగాన్ని ఆదుకుంటామన్న ఎన్నికల నినాదాన్ని బడ్జెట్ కేటాయింపుల ద్వారా ఆచరణలో అమలు చేసి చూపించారని ఈ సందర్భంగా ఆమె హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రాన్ని సస్యశ్యామలంగా మార్చేలా జలవనరుల శాఖకు అధిక శాతం నిధులు కేటాయించారన్నారు. బీసీల సంక్షేమానికి సబ్ ప్లాన్‌తో పాటు ఎస్సీ, ఎస్టీ మైనార్టీల అభివృద్ధికి బాటలు వేశారని ప్రశంసించారు. ఆంధ్రప్రదేశ్ బడ్జెట్‌లో గతంలో ఎన్నడూ లేని విధంగా తొలిసారిగా తెలుగు భాషకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 10 కోట్లు కేటాయించడంపై ఆమె ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఒకవైపు విద్య, వైద్య, పారిశ్రామిక రంగాలకు పెద్ద పీట వేస్తూనే మరోవైపు పేదలు, మధ్య తరగతి వర్గాల ప్రజల సంక్షేమానికి బాటలు వేసి అన్ని వర్గాలకు సమన్యాయం చేసిన బడ్జెట్ అని ఈ సందర్భంగా ఆమె తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ గతినే మార్చిన ఈ అద్భుతమైన బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, ఆర్థిక, వ్యవసాయ శాఖ మంత్రులు పయ్యావుల కేశవ్, అచ్చెన్నాయుడులను ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు.

నిరుద్యోగులకు ఉపాధి కలిగే విధంగా చర్యలు

నెల్లూరు కలెక్టరేట్, ఫిబ్రవరి 28, ప్రభాత వార్త రాబోయే ఆర్థిక సంవత్సరంలో మంచి నైపుణ్య శిక్షణ ఇచ్చి ఎక్కువ మంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించే చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఒ.ఆనంద్ స్కిల్ డెవలప్మెంట్ అధికారులకు సూచించారు. శుక్రవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో జిల్లా స్కిల్ డెవలప్మెంట్ ప్లాన్ 2025 - 26 పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ పరిశ్రమల అధికారులు, యాజమాన్యాలతో సమావేశాలు నిర్వహించి నిరుద్యోగులకు వారి ప్రాంతాలలోనే ఎక్కువ మందికి ఉపాధి కలిగే విదంగా చర్యలు తీసుకోవాలన్నారు. గత సమావేశం లో జరిగిన స్కిల్ కమిటీ సమావేశంలో చర్చించిన అంశాలపై తీసుకున్న చర్యలను సమీక్ష చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి షేక్ అబ్దుల్ ఖయ్యూం, డి ఆర్ డి ఎ పిడి నాగ రాజ కుమారి, బిసి,ఎస్సీ కార్పొరేషన్ ఇ డి ఎ. నిర్మలా దేవి, గిరిజన సంక్షేమ అధికారి పరిమళ పలువురు అధికారులు పాల్గొన్నారు.

నేత్ర పర్వంగా మూలస్థానేశ్వరుని రథోత్సవం

నెల్లూరు,ఫిబవరి28 ప్రభాతవార్త-విద్య నగరంలోని స్థానిక మూలాపేటలో వెలసియున్న శ్రీ భ్రమరాంభ సమేత మూలస్థానేశ్వరస్వామి ఆలయం శివరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం నిర్వహించిన రథోత్సవం నేత్రపర్వంగా సాగింది. హర హర మహాదేవ శంబోశంకర నామస్మరణలతో మూలపేట ప్రాంతం మారుమెగింది. ఈ రథోత్సవ వేడుకల్లో ముఖ్యఅతిథిగా నారాయణ విద్యాసంస్థల జిఎం వేమిరెడ్డి,తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు విజయభాస్కర్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు గావించి రథోత్సవాన్ని ప్రారంభించారు. ఆలయ నిర్వాహకులు, స్థానిక కార్పోరేటర్లు వేమిరెడ్డికి సాధర స్వాగతం పలికారు. శివాలయం వీధుల్లో బ్రమారింబికా సమేత శ్రీ మూలస్థానేశ్వర స్వామి వారి ఉత్సవమూర్తులను వేదమంత్రాలు, మంగళవాయిద్యాల నడుమ ప్రత్యేకంగా అలంకరించిన రథంపై ఊరేగించారు. ఈ సందర్భంగా వేమిరెడ్డిమాట్లాడుతు రాష్ట్ర పురపాలకశాఖ మంత్రి పొంగూరు నారాయణ ప్రత్యేక ఆదేశాల మేరకు కార్పోరేషన్ అధికారులు ఎటువంటి ఇబ్బందులకు కలుగకుండా అన్నీ ఏర్పాట్లుచేయటం జరిగిందన్నారు. పోలీసులు, విద్యుత్,మున్సిపల్ అనీశాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఉత్సవాలను విజయవంతం చేయటం గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో దేవాదాయశాఖ అసిస్టెంట్ కమిషర్ జనార్దన్‌రెడ్డి, ఈఓ ఆర్వభూమి శ్రీనివాసులురెడ్డి, కార్పోరేటర్లు చాట్ల నరసింహారావు, నూనె మల్లికార్జునయాదవ్, ఆలయ మాజీ చైర్మన్ ఆలూ్తరి గిరిష్‌రెడ్డి , పుట్ట అజయ్‌రెడ్డి, నాయకులు నాని, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు నూతన ఆవిష్కరణలపై దృష్టి సారించాలి

నెల్లూరు,ఫిబవరి28ప్రభాతవార్త-విద్య విద్యార్థులు ప్రశ్నించే తత్వం అలవాటుచేసుకుని , నూతన ఆవిష్కరణలపై దృష్టి సారించాలని జిల్లా సైన్స్ అధికారి డి.కరుణాకర్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం నగరంలోని స్థానిక వేదాయపాలెంలోని శ్రీస్థాయి మహావిద్యాలయం పాఠశాలలో నిర్వహించిన సైన్స్ ఎక్స్‌పో-2025 ప్రారంభోత్సవంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు విద్యార్థులకు సైన్స్‌పై చిన్నతనం నుండే మక్కువ పెరిగేలా అధ్యాపకులు వారిని ప్రోత్సహించాలన్నారు. ఇటువంటి ఎక్స్‌పోల నిర్వహణతో విద్యార్థులకు ఆశక్తి పెరుగుతుందని,వారిలో దాగిఉన్న ప్రతిభ వెలికితీసేందకు ఉకపరిస్తుందన్నారు. ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న విద్యాసంస్థల అధినేత టి.నారాయణ అభినందనీయులని కొనియాడారు. అనంతరం సైన్స్ అధికారిని పాఠశాల డైరెక్టర్ టి.నారాయణ పుష్పగుచ్చాలు అందించి శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. సుమారు 200కుపైగా నమూనాలను విద్యార్థులు ఈ ఎక్స్‌పోలో ప్రదర్శించారు. ఉత్తమంగా నిలిచిన నమూనాలకు బహుమతులు అందిచటంతోపాటూ అందరికి సర్టిఫికేట్స్ పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

జీవిత, వాసుకి ఉద్యోగ విధుల నుంచి శాశ్వత తొలగింపు

నెల్లూరు ఫిబ్రవరి 28 ప్రభాతవార్త వైద్యం జిల్లా లోని ఎల్లాయపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎఫ్ ఎన్ ఓ గా పని చేస్తున్న దార్ల జీవిత, సర్వాయిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ఎఫ్ ఎన్ ఓ గా పనిచేస్తున్న వాసుకి ఇరువురు కలిసి కోవూరు పాటూరు రోడ్డు నందు గత రాత్రి బంగారు చైన్ దొంగతనానికి పాల్పడి వీరి ఇరువురిని రెడ్ హ్యాండ్ గా స్థానికులు పట్టుకొని పోలీసులకు అప్పగించిన విషయం విధితమే . ఈ విషయమై వారు ఇరువురిపై కోవూరు పోలీస్ స్టేషన్ నందు ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసి అరెస్టు చేశారు. వీరిరువురు ఆప్కాస్ లో తాత్కాలిక ఉద్యోగులుగా పని చేయడం వలన వీరిని శాశ్వతముగా ఉద్యోగ విధుల నుంచి తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లుగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ వంగల. సుజాత శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు

సోమశిల నీటిమట్టం

అనంతసాగరం, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త: మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి గురువారం సాయంత్రానికి 401 క్యూసెక్కుల వంతున వరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్థ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయం లో59.275టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్ఎఫ్‌సికి 350, ఎన్ఎఫ్‌సికి 650, పెన్నా డెల్టాకు 2480, కండలేరు వరద కాలువకు200 క్యూసెక్కులు వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 97.908మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

సోలార్ విద్యుత్తు ఏర్పాటుపై ప్రజలకు అవగాహన కల్పించండి

కమిషనర్ సూర్యతేజ

నెల్లూరు కార్పొరేషన్, ఫిబ్రవరి 28 ,ప్రభాతవార్త : కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించిన సూర్య ఘర్ బిజిలి పథకంపై ప్రజలకు అవగాహన కల్పించి అతి తక్కువ ఖర్చుతో సోలార్ విద్యుత్ ను ఏర్పాటు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ వార్డు సచివాలయ ఎనర్జీ సెక్రటరీలకు సూచించారు. పారిశుద్య పనుల పర్యవేక్షణలో భాగంగా కమిషనర్ శుక్రవారం 23వ డివిజన్ పడారుపల్లి,చలపతి నగర్, సుందరయ్య కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా వివిధ అంశాలపై కమిషనర్ స్పందిస్తూ రోడ్డుపై ట్రాఫిక్ కు ఇబ్బందికరంగా రోడ్డుపై నిలిపి ఉన్న పాత ఉపయోగంలో లేని వాహనములను వెంటనే పోలీసు వారి సహకారంతో తొలగించవలసినదిగా టౌన్ ప్లానింగ్ సిబ్బందిని ఆదేశించారు. రోడ్డుపై ఎత్తుగా ఉన్న పలకలను తొలగించి సమాంతరంగా చేయాలని ఇంజనీరింగ్ అధికారులను కమీషనర్ ఆదేశించారు. జెసిబిల సహాయంతో ప్రజలకు అసౌకర్యంగా ఉన్నటువంటి ఖాళీ స్థలలో ఉన్న పిచ్చి మొక్కలను యజమానులకు నోటీసులు ఇచ్చి వారి స్వంత ఖర్చులతో పరిశుభ్రంగా ఉంచుకునేలా చర్యలు తీసుకోవాలని శానిటేషన్ సిబ్బందిని కమిషనర్ ఆదేశించారు. జంక్షన్ పాయింట్ల వద్ద చిన్న లైట్లను తొలగించి అదే స్థానంలో పెద్ద హై మాక్స్ లైట్లు అమర్చాలని కమిషనర్ ఇంజనీర్ లైటింగ్ విభాగం వారికి సూచించారు. ఎనర్జీ సెక్రటరీకి సచివాలయ పరిధిలో ఇళ్లకు సోలార్ పలకలను ఏర్పాటు చేసుకునేలా ప్రజలకు చైతన్యం కలిగేలా అవగాహన కల్పించాలని సూచించారు. అలాగే పడారుపల్లి వద్ద ఉన్న పార్కును పరిశీలించి అక్కడ నూతనంగా ఏర్పాటు చేసిన జిమ్ పరికరాలను పరిశీలించారు. అనంతరం ఇంజనీరింగ్ సిబ్బందికి పార్కు నిర్వహణ, రక్షణ కోసం వాచ్మెన్ ను నియమించి పార్కు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. శానిటేషన్ సిబ్బంది చేత పార్కు మొత్తం శుభ్రం చేయవలసిందిగా అలాగే అడిషనల్ డైరెక్టర్ హార్టికల్చర్ ప్రదీప్ కుమార్ ని గ్రీనరీ కొరకు చెట్లు నాటించమని సూచించారు. పడారు పల్లి వద్ద పందులు, కుక్కల వల్ల ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా తగు చర్యలు తీసుకోమని సూచించారు. సుందరయ్య కాలనీ నేషనల్ హైవే వద్ద పెద్ద కాలువ పారుదలకు ఇబ్బందికరంగా ఉన్న దగ్గర నేషనల్ హైవే అధికారుల ద్వారా సులభంగా నీరు వెళ్లేందుకు తగిన చర్యలు తీసుకుంటామని స్థానిక ప్రజలకు తెలియజేశారు. డివిజన్ పరిధిలో పాడైన డస్ట్ బిన్ లను తొలగించి వాటి స్థానంలో కొత్త డస్ట్ బిన్లు ఏర్పాటు చేయవలసిందిగా అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ శ్రీనివాసులరెడ్డి, ప్రజా ప్రతినిధులు, సూపరింటెండెంట్ ఇంజనీర్ రామ్మోహన్ రావు, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ చైతన్య, డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శేషగిరిరావు, వెటర్నరీ డాక్టర్ మదన్ మోహన్, అడిషనల్ డైరెక్టర్ హార్టికల్చర్ ప్రదీప్ కుమార్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు ప్రసాదు, ముజాహిద్దీన్, రెవిన్యూ ఆఫీసర్ ఇనాయతుల్లా, సర్వేయర్ కామేశ్వరరావు, సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

అల్లీపురం డంపింగ్ యార్డ్ వ్యర్థాల నిర్వహణ పనులను పర్యవేక్షించిన మేయర్

నెల్లూరు కార్పొరేషన్,ఫిబ్రవరి 28, ప్రభాతవార్త: నెల్లూరు కార్పొరేషన్ పరిధిలోని అల్లీపురం డంపింగ్ యార్డును మేయర్ స్రవంతి శుక్రవారం సందర్శించి వ్యర్థాల నిర్వహణ పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ అల్లీపురం డంపింగ్ యార్డ్ చుట్టూ ఉన్న ప్రహరీ గోడ కొంత మేరకు దెబ్బతినికూలిపోయున్నందున, శిధిలమైన చోట అవసరమైన మేరకు గోడను నిర్మించేందుకు ప్రతిపాదనలను సిద్ధం చేయాలని మేయర్ స్రవంతి అధికారులను ఆదేశించారు. నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్ల నుంచి చెత్త సేకరణ వాహనాల ద్వారా ఇంటింటి నుంచి సేకరిస్తున్న వ్యర్థాలను అల్లీపురంలోని డంపింగ్ యార్డ్ కు ప్రతిరోజు తరలిస్తారని తెలిపారు. నెల్లూరు నగరంలోని అన్ని డివిజన్ల నుండి తడి పొడి వ్యర్థాలను విడివిడిగా సేకరించి ప్రతిరోజు దాదాపు 300 టన్నుల వ్యర్థాలను డంపింగ్ యార్డ్ కు తరలించి అక్కడినుంచి దొంతాలి యార్డుకు తరలిస్తారని వివరించారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కూడా పారిశుద్య పనుల నిర్వహణమీద ప్రత్యేక దృష్టి సారించి ఇందులో భాగంగా పెద్ద ఎత్తున పారిశుద్య పనులకు నిధులు కేటాయించారని తెలిపారు. నగరపాలక సంస్థ పరిధిలో క్రమం తప్పకుండా పారిశుధ్య పనులను ఎప్పటికపుడు పర్యవేక్షిస్తూ నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు కృషి చేస్తున్నామని తెలియజేసారు. వ్యర్థాలను డంపింగ్ యార్డ్ కు తరలించే క్రమంలో వాహనాల పైన తప్పనిసరిగా వలలను కప్పి ఉంచి వ్యర్థాలు రోడ్లపై పడకుండా తగిన జాగ్రత్త చర్యలు తప్పనిసరిగా తీసుకోవాలని సిబ్బందికి మేయర్ సూచించారు. డంపింగ్ యార్డ్ ప్రవేశంలో వాహనాలు ప్రణాళికబద్ధంగా రవాణా అయ్యేలా జాగ్రత్తలు తీసుకొని, ట్రాఫిక్ అంతరాయాలు కలుగకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని మేయర్ అధికారులకు సూచించారు. అధికారులు,స్థానిక నాయకులు పాల్గొన్నారు

జిల్లా వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు

జిల్లాలో 298 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు

జాయింట్ కలెక్టర్ కార్తీక్

నెల్లూరు కలెక్టరేట్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త ధాన్యం రైతులు తమ ధాన్యాన్ని ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధరకు విక్రయించుకునేందుకు అనుకూలంగా జిల్లా లో 298 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. నెల్లూరు రూరల్ మండలం కలివేళిపాలెం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం నందు ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం జాయింట్ కలెక్టర్ తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రంలో రైతులకు అవసరమైన సదుపాయాలు, తేమ శాతాన్ని పరీక్షించే పరికరాలు, సరిపోవు గోతవు సంచులు, హమాలీలు తదితర విషయాలను పరిశీలించి రైతులతో ముఖాముఖి మాట్లాడారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ దళారుల బారిన పడి రైతులు మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో విక్రయించి ప్రభుత్వం నిర్దేశించిన మద్దతు ధరను పొందవలసిందిగా రైతులకు సూచించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేస్తామని, రైతులు ఎటువంటి ఆందోళన చెందవద్దని కోరారు. ఈ సందర్భంగా కలివేళిపాలెం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘానికి వే బ్రిడ్జి, అదనపు గిడ్డంగి ఏర్పాటు చేయవలసిందిగా రైతులు కోరగా తగు ప్రతిపాదనలు పంపవలసిందిగా డిసిఒకు సూచించారు. అదేవిధంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల సక్రమ నిర్వహణకు సహకార, పౌరసరఫరాల, వ్యవసాయ అధికారులు సంయుక్తంగా కృషి చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార శాఖ అధికారి గురప్ప, పౌర సరఫరాల సంస్థ డి యం అర్జున్ రావు, డీఎస్ఓ అంకయ్య, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఈ ప్రభుత్వ బడ్జెట్‌లో సామాన్య ప్రజలకు మొండి చేయి మిగిల్చారు

పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి

నెల్లూరు రూరల్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త గుంటూరు శాసనమండలి ఆవరణలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శాసనమండలి సభ్యులతో కలిసి తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు. గత ఏడాది ఎన్నికల సందర్భంగా ఉద్యోగులు, నిరుద్యోగులను కూటమి పార్టీలు హామీలతో ఆకట్టుకున్నారు. 2019లో జగన్ మొదటి కాబినెట్ లోనే ఉద్యోగులకు 29 శాతం ఐఆర్ ప్రకటించారు. 23 శాతం పీఆర్సీని ఇచ్చారు. కూటమి ప్రభుత్వం మంచి ఐఆర్ ఇస్తామని, పీఆర్సీని అమలు చేస్తామని ఎన్నికలకు ముందు హామీ ఇచ్చారు. ఈ బడ్జెట్‌లో ఐఆర్ ప్రకటిస్తారు, పీఆర్సీ కోసం కమిటీ వేస్తారని అందరూ ఆశగా ఎదురుచూశారు. కానీ ఎక్కడ దానిపై ప్రస్తావన లేదు. నిరుద్యోగులకు సంబంధించి మెగా డీఎస్సీ అని ప్రకటించి, ఇప్పటి వరకు నోటిఫికేషన్ ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్నారు. కొత్త ఉద్యోగాల గురించి ఎక్కడా ప్రభుత్వం నుంచి స్పష్టత లేదు. నిరుద్యోగులకు ఇస్తామన్న భృతిపై కేటాయింపులు లేవు. విద్యార్థులకు గత ఏడాదికి సంబంధించి మూడు క్వార్టర్ల బకాయిలను కూడా చెల్లించలేదు. ఇప్పటి వరకు ఆరు క్వార్టర్ల ఫీజు రీయింబర్స్ మెంట్ పెండింగ్ లో పెట్టారు. పరీక్షలు పూర్తవుతున్న నేపథ్యంలో బకాయిలు ఉన్నాయంటూ విద్యాసంస్థల యాజమాన్యాలు సర్టిఫికేట్లు ఇవ్వడం లేదన్నారు. రాష్ట్రం అప్పుల పాలయ్యిందని గత ప్రభుత్వంపై నిందలు వేశారు. ఈ రోజు బడ్జెట్‌లో జగన్ 2023-24లో కేవలం రూ.79 వేల కోట్లు మాత్రమే అప్పులు తీసుకువచ్చారని రాశారు. అన్ని పథకాలు అమలు చేసిన తరువాత కూడా చేసిన అప్పులు ఇవి. కానీ కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలకు గానూ ఏ పథకాన్ని అమలు చేయకుండానే ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.1.04 లక్షల కోట్లు అప్పులు చేస్తామని, గత ఏడాది రూ.98,576 కోట్లు అప్పులు చేశామని బడ్జెట్ లో ప్రకటించారు. బడ్జెట్ లోని డొల్లతనంపై సభలో నిలదీస్తాం. 3వ తేదీన వీసీల బలవంతపు రాజీనామాలపై ఆధారాలు బయటపెడతాం రాష్ట్రంలో వీసీల రాజీనామాలపై మంత్రి నారా లోకేష్ కు ఆధారాలు ఇస్తామని చెప్పాం. పంతొమ్మిది మంది వీసీలను బెదిరించి రాజీనామాలు చేయించారు. మూడో తేదీన అన్ని ఆధారాలను సమర్పించబోతున్నాం. వీసీలు ఇచ్చిన రాజీనామాల్లో ఏపీ ప్రభుత్వం నుంచి సూచనలు, ఉన్నత విద్యామండలి చైర్మన్ నుంచి వచ్చిన ఆదేశాల మేరకు రాజీనామా చేస్తున్నట్లు రాశారు. బలవంతంగా చేయించారనేది దానిని బట్టి అర్థమవుతోంది. వీసీల వద్దకు వెళ్లి టీడీపీ గుండాలు బెదిరించి రాజీనామాలు చేయించారు. దీనికి సంబంధించిన వీడియోలను కూడా సమర్పిస్తాం. ఈ ఘటనలపై మీడియాలో వచ్చి కథనాలు, వీడియోలను కూడా అందచేస్తాం రెండు రోజుల్లో రాజీనామా చేయాలంటూ ఉన్నత విద్య ప్రిన్సిపల్ సెక్రటరీ ఆదేశించారు. దీనిపై జ్యుడీషియల్ ఎంక్వయిరీ వేయాలి. వీసీలపై దాడులకు తెగబడిన వారికి నామినేటెడ్ పదవులు కూడా ఇచ్చారు.

2న వర్చూసా బ్లూమ్‌ఫీల్డ్ మెగా వెంచర్ ప్రారంభం

నెల్లూరు,ఫిబవరి28 ప్రభాతవార్త-విద్య మార్చి 2న స్థానిక మనుబోలు హైవే దగ్గర తమ నూతన ప్రాజెక్టు వర్చూసా బ్లూమ్‌ఫీల్డ్ మెగా ప్రాజెక్టు వెంచర్ బ్రోచర్ లాంచ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నామని వర్చూసా లైఫ్‌స్పేసెస్ సంస్థ జిఎం ఎల్.శివాజీ పేర్కొన్నారు. శుక్రవారం నగరంలోని స్థానిక సంస్థ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు తమ సంస్థ అధినేత వాయుగుండ్ల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో స్థాపించిన నాటి నుండి అనేక ప్రాజెక్టులను చేపట్టి వినియోగదారుల నమ్మకాన్ని చోరగోందన్నారు. అదే నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ మనుబోలు హైవేకి దగ్గరగా 70 ఎకరాల్లో వెంచర్‌ను ఏర్పాటుచేశామని, 2వేతదీన బ్రోచర్ లాంచ్ ను చేపట్టనున్నామన్నారు. ఈ వేడుకల్లో మంత్రి పొంగూరు నారాయణ, ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డిలు ముఖ్యఅతిథులుగా పాల్గొననున్నానరని, అలాగే సినీ తారలు ఐశ్వర్య రాజేష్, నిధి అగర్వాల్, గాయినీ గాయకులు శ్రీకృష్ణ, చాగంటి సాహితి, జబర్దస్ కళాకారులు తదితరులు పాల్గొననున్నారన్నారు. ప్రారంభోత్సవం సందర్భంగా ఫ్లాట్స్ బుక్‌చేసుకున్న వారికి తమ సంస్థ అరకేజీ వెండిని బహుమతిగా ఇవ్వనుంద్నారు. అందరూ ఈ అవకాశానిక్న సద్వినియోగం చేసుకోవాలన్నారు. మేనేజర్లు దివ్య, సిజిఎంలు సుధాకర్ సత్తార్, కాంచన, ప్రసాద్, జిఎం రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

గల్లంతైన తెల్లరాయి ఎమైంది ?

మాయాజాలంలో మైనింగ్ అధికారుల కీలక పాత్ర

దోషులు ఎవ్వరో తేల్చని అధికారులు

చేజర్ల ఫిబ్రవరి 28 ప్రభాతవార్త కోట్లాదిరూపాయాలు విలువ చేసే తెల్లరాయి మైనింగ్ అధికారుల ఆదీనంలో నుండి గల్లంతు అయిన సంఘటన వార్త దినపత్రికలో పలు కథనాలు వచ్చినా మైనింగ్ అదికారులు మాత్రం చీమ కుట్టిన్నట్లు లేకపోవడం పట్ల సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. వార్త పత్రికలో ఈ వ్యవహారం వెలుగు చూసినా రెండు వరాలకే అధికారులు కళ్ళు తెరవడం వెనుక దాగివున్న మతలబు ఎంటో బోదపడడం లేదు. వివరాలలకు వెళితే చేజర్ల మండలం కొలపనాయుడుపల్లి గ్రామంలో అధికారుల కళ్ళకు గంతులు కట్టి కొందరు తెల్లరాయి వ్యాపారులు ప్రభుత్వ ఆదీనంలో ఉన్న తెల్లరాయిని రాత్రికి రాత్రే తరలించుకోని పోయారు. ఈవిషయాన

కావలి నియోజకవర్గంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు

జాయింట్ కలెక్టర్ కార్తీక్

కావలి, ఫిబ్రవరి28 ప్రభాతవార్త శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వ్యాప్తంగా 298 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేసినట్లు నెల్లూరు జాయింట్ కలెక్టర్ కార్తీక్ తెలిపారు. కావలి నియోజకవర్గంలో గ్రామాలవారీగా రైతులకు అందుబాటులో ఉండేలా ధాన్యంకొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేసినట్లు తెలి పారు.

కావలి మండలంలో...కావలి మండలంలోని ఆముదాలదిన్నె, అన్నగారిపాలెం-1, చెంచుగానిపాలెం-2, గౌరవరం,తాళ్లపాలెం,తుమ్మలపెంట 1, 2,చెన్నాయపాలెం, పెదపుత్తేడుపాలెం,ఆనెమడుగు,సర్వాయపాలెం ,రుద్రకోట,చలంచర్ల, కొత్తపల్లి,సిరిపురం ప్రాంతాల్లో ధాన్యంకొనుగోలు కేంద్రాలుఏర్పాటుచేసినట్లు తెలిపారు.

అల్లూరు మండలంలో...అల్లూరు మండలంలో అల్లూరు-1, అల్లూరు-2, బీరంగుంట, నార్తుమోపూరు, సింగపేట, అల్లూరు, అల్లూరు 3, 4, గోగులపల్లి, గ్రద్దగుంట, యిస్కపల్లి 1, 2, ఇందుపూరు, పురిణి ప్రాంతాల్లో కొనుగోలు కేంద్రాల్లో కొనుగోళ్లకు సంబంధించి సిబ్బందిని నియమించినట్లు తెలిపారు.

బోగోలు మండలంలో...బోగోలు మండలంలోని బోగోలు-1, కడనూతల, జువ్వలదిన్నె, జెపి గూడూరు, ఏనుగులబావి, నాగులవరం, ముంగమూరు, కోవూరుపల్లి, బోగోలు-4, బిట్రగుంట, తాళ్లూరు ప్రాంతాల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేస్తున్నారు.

దగదర్తి మండలంలో...దగదర్తి మండలంలో బోడిగుడిపాడు, చెన్నూరు, దగదర్తి, ధర్మవరం (మనుబోలుపాడు), దామవరం (కెకె గుంట), దుండిగం, కాట్రాయపాడు, వెలుపోడు, ఉలవపాళ్ల, శ్రీరామపురం (పెద్ద పుత్తేడు) తడకలూరు, తురిమెర్ల ప్రాంతాలలోని కొనుగోలు కేంద్రాలు కొనుగోళ్లకు సంబంధించి సిబ్బందిని నియమించి అన్ని ఏర్పాట్లు చేసినట్లు జాయింట్ కలెక్టర్ కార్తీక్ తెలిపారు. రైతులందరూ ఈ కొనుగోళ్ల కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

వెంకటగిరి నియోజకవర్గంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు: జాయింట్ కలెక్టర్ కార్తీక్

రాపూరు **ఫిబ్రవరి28 ప్రభాతవార్త** జిల్లావ్యాప్తంగా 298 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేసినట్లు జాయింట్ కలెక్టర్ కార్తీక్ తెలిపారు. వెంకటగిరి నియోజకవర్గంలో గ్రామాలవారీగా రైతులకు అందుబాటులో వుండేలా ధాన్యం కొనుగోలు కేంద్రాలు పనిచేస్తాయని ఆయన చెప్పారు.

కలువాయి మండలంలో...బద్దెవోలు, కలువాయ, మాదన్నగారిపల్లి, తెలుగురాయపురం 2, లలితానగర్, వీరుబొట్లపల్లి, కుల్లూరు1

రాపూరు మండలంలో....రాపూరు3, జోరేపల్లి, రాపూరు1 సైదాపురం మండలంలో...అనంతమడుగు, చీకవోలు, సైదాపురం 1, తురిమెర్ల, రామసాగరం, తుమ్మలతలుపూరు, గిద్దలూరు. కొనుగోలు కేంద్రాల్లో కొనుగోళ్లకు సంబంధించి సిబ్బందిని నియమించి అన్ని ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు.రైతులందరూ ఈ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

సర్వేపల్లి నియోజకవర్గంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు

-జాయింట్ కలెక్టర్ కార్తీక్

వెంకటాచలం,ఫిబ్రవరి 28,ప్రభాతవార్త: జిల్లావ్యాప్తంగా 298 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేసినట్లు జాయింట్ కలెక్టర్ కార్తీక్ తెలిపారు. సర్వేపల్లి నియోజకవర్గంలో గ్రామాలవారీగా రైతులకు అందుబాటులో వుండేలా ధాన్యం కొనుగోలు కేంద్రాలు పనిచేస్తాయని ఆయన చెప్పారు.

పొదలకూరు మండలంలో... పొదలకూరు 1, మరుపూరు, వావింటపర్తి, తాటిపర్తి 1,2, నావూరు, మహ్మదాపురం, డేగపూడి, బిరదవోలు, సూరాయపాలెం, బత్తులపల్లి, దుగ్గంట, నేదురుపల్లి, విరువూరు

వెంకటాచలం మండలంలో... వెంకటాచలం మండలంలోని కురిచెర్లపాడు, చవటపాలెం, నిడుగుంట పాలెం, ఇడిమేపల్లి, తిక్కవరప్పాడు, పూడిపర్తి, జివిఆర్‌పాలెం, వెంకటాచలం, అనికేపల్లి, కసుమూరు1, 3, కంటేపల్లి, కనుపూరు, చెముడుగుంట, కాకుటూరు, సర్వేపల్లి, ఈదగాలి, ఇస్కపాలెం.

టిపి గూడూరు మం డలంలో... కోడూరు 1, చిన్నచెరుకూరు, పోట్లపూడి, వెంకన్నపాలెం, కోడూరు 2, టిపిగూడూరు,మాచర్లవారిపాలెం,ఈదూరు,వరకవిపూడి వరిగొండ1,2,పేడూరు,ఇస్కపాలెం,నరుకూరు

మనుబోలుమండలంలో.మనుబోలు1,కాగితాలపూరు,జట్లకొండూరు, వీరంపల్లి, మడమ నూరు, అక్కంపేట, పిడూరు, బద్దెవోలు, గురివిందపూడి, చెరుకుమూడి, కట్టువపల్లి, చెర్లోపల్లి, మనుబోలు 2, వెంకన్నపాలెం.

ముత్తుకూరు మండలంలో... బ్రహ్మదేవం 1, కృష్ణపట్నం, వల్లూరు, ముసునూరువారిపాలెం, నారికేలపల్లి, పంటపాలెం, పిడతాపోలూరు, తాళ్లపూడి, వల్లూరు. కొనుగోలు కేంద్రాల్లో కొనుగోళ్లకు సంబంధించి సిబ్బందిని నియమించి అన్ని ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు.రైతులందరూ ఈ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

మార్కెట్ నిర్మాణ పనులలో నాణ్యతా ప్రమాణాలు పాటించండి

బుచ్చి ఫిబ్రవరి 28 ప్రభాతవార్త మార్కెట్ నిర్మాణంలో లోపాలున్నాయని విమర్శలు వచ్చిన నేపద్యంలో చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళీ, వైస్ చైర్‌పర్సన్ యరటపల్లి శివకుమార్‌రెడ్డి తో కలిసి మార్కెట్ నిర్మాణం పనులను పరిశీలించారు. షాపుల కొలతలలో ఎటువంటి వ్యవత్యాసాలు రాకుండా చూడాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న మార్కెట్ నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని కోరారు. మార్కెట్ విస్తరణ పనుల కారణంగా చాలా మంది వ్యాపారులు ఉపాధీ కోల్పోయారని వారి జీవనోపాదిని దృష్టిలో పెట్టుకొని నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో వాస్తుపైన అవగాహన ఉన్న పెద్దలు ఇసుకపాళెం మస్తానయ్య ప్లాన్‌ను పరిశీలించారు. వైస్ చైర్మన్ యరటపల్లి శివకుమార్‌రెడ్డి, స్థానిక కౌన్సిలర్ రాచూరు సత్యనారాయణ పాల్గొన్నారు.

న్యాయవాదుల భవిష్యత్తుకు విఘాతం కలిగే చట్టాలను రద్దుచేయండి

ఆత్మకూరు,ఫిబ్రవరి28,ప్రభాతవార్త: పట్టణంలోని కోర్టు ఆవరణలో శుక్రవారం న్యాయవాదులు విధులు బహిష్కరించి నిరసన తెలిపారు. ఇటీవల కేంద్రప్రభుత్వం తెచ్చిన చట్ట సవరణ బిల్లు ద్వారా న్యాయవాది వృత్తిలో ఉన్న తమకు ఇబ్బంది కలిగేలా ఉందని రాష్ట్ర బార్ కౌన్సిల్ పిలుపుమేరకు ఆత్మకూరు పట్టణంలోని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తాము నిరసన తెలుపుతున్నామన్నారు. గత మూడు రోజులుగా జరుగుతున్న విధుల బహిష్కరణ కార్యక్రమం నేడు కూడా కొనసాగిందన్నారు. బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మాట్లాడుతూ కేంద్ర చట్టాన్ని రద్దు పరచాలని, న్యాయవాదుల స్వేచ్ఛకు భంగం కలిగించకుండా వృత్తిరక్షణ కలిగించేలా చర్యలు చేపట్టాలన్నారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఆత్మకూరు బార్ కౌన్సిల్ అధ్యక్షుడు సిరాజుద్దీన్, సెక్రటరీ ఖాజారసూల్ , సీనియర్ న్యాయవాదులు ఎల్.వి.రమణయ్య, షేక్ నజీర్, కె.వి.శేషారెడ్డి ,న్యాయవాదులు పాల్గొన్నారు.

పి 4 సర్వేను మార్చి 3లోపు పూర్తిచేయాలి

ఆత్మకూరు,ఫిబ్రవరి28,ప్రభాతవార్త: పి4 (పబ్లిక్, ప్రవేట్ పీపుల్ పార్టనర్‌షిప్) సర్వేను మార్చినెల 3వ తేదీ లోపు పూర్తిచేయాలని ఎంపిడిఒ పి.ఐజాక్‌ప్రవీన్ ఆదేశించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రస్తుతం మండలంలో నిర్వహిస్తున్న ఈ సర్వేను అందరూ సచివాలయ సిబ్బంది క్లస్టర్స్ వారీగా పూర్తిచేయాలని ఇప్పటి వరకు 57శాతం పూర్తిచేశారని ఎంపిడిఒ తెలిపారు. ఆత్మకూరు మండలంలో మొత్తం 9295గృహాలకు గాను 5341 గృహాల సర్వే పూర్తయిందన్నారు. మిగిలిన 3954 గృహాల సర్వే పూర్తిచేయాల్సి ఉందన్నారు. నువ్వురుపాడు సచివాలయ పరిధిలోని అశ్వనిపురం, లో శుక్రవారం పి4సర్వేను ఎంపిడిఒ పరిశీలించారు. ఈసర్వేలో 20శాతం ప్రజల జీవనోపాదులు మెరుగుపరచడంలో తగిన ప్రణాళికలు రూపొందిస్తారన్నారు.సమాజంలో ఉన్నత స్థానంలో ఉన్న 10శాతం ప్రజల సహకారాన్ని తీసుకోవడానికి ఈసర్వే తోడ్పడుతుందన్నారు. ఈకార్యక్రమంలో వెల్ఫేర్ అసిస్టెంట్ రవూఫ్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ రాజశేఖర్ పాల్గొన్నారు.

సైన్స్‌తోనే మానవ మనుగడ సాధ్యం

వరికుంటపాడు, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త నేటి ఆధునిక సమాజంలో కూడా సైన్స్ ద్వారానే మానవ మనుగడ సాధ్యమవుతుందని నర్రవాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ హరీష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక విశ్వతేజ పాఠశాలలో కరస్పాండెంట్ దొంతిరెడ్డి వాసుదేవరెడ్డి ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైద్యాధికారి డాక్టర్ హరీష్‌రెడ్డి పాల్గొని విద్యార్థులు ప్రదర్శించిన వైజ్ఞానిక ప్రదర్శనలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకొని సైన్స్ ప్రయోగాల పట్ల అభిరుచిని పెంపొందించుకోవాలన్నారు. నేటి బాలలే రేపటి సమాజం కాబట్టి ప్రతి విద్యార్థి కూడా సైన్స్‌పై మక్కువతో ముందుకు సాగాలని కోరారు. అనంతరం విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ దొంతిరెడ్డి బిందురెడ్డి, ఉపాధ్యాయులు బాలనరసింహారెడ్డి, కిరణ్, ఖాజా మహబూబ్, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

నేటి నుండి బోగోలు ఎస్‌డబ్ల్యూపిసి షెడ్ నందు శిక్షణాకార్యక్రమం

బిట్రగుంట ఫిబ్రవరి 2(ప్రభాతవార్త : ఉన్నతధికారుల ఆదేశాల మేరకు బోగోలు గ్రామపంచాయతీలోని ఎస్‌డబ్లూపిసి షెడ్ ను ట్రైనింగ్ సెంటర్ షెడ్ గా ఎంపిక చేసియున్నారని పంచాయతీ కార్యదర్శి జహీర్ తెలిపారు.కావున బోగోలు షెడ్ నందు మార్చి 1 నుండి 5వ తేదివరకు ఆయా మండలాల నుండి వచ్చే ఎమ్‌పిడిఒ లు, ఈఒఆర్‌డి లు, పంచాయతీ కార్యదర్శులు, గ్రీన్ అంబాసిడర్స్ నకు శిక్షణ ఇవ్వడం జరుగుతుంది అని పేర్కొన్నారు.

నెల్లూరు రూరల్ ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు

- జాయింట్ కలెక్టర్ కార్తీక్

నెల్లూరు రూరల్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త: జిల్లా వ్యాప్తంగా 298 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు జాయింట్ కలెక్టర్ కార్తీక్ తెలిపారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో గ్రామాలవారీగా రైతులకు అందుబాటులో వుండేలా ధాన్యం కొనుగోలు కేంద్రాలు పనిచేస్తాయని ఆయన చెప్పారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో కాకుపల్లి బిట్ 1, పెనుబర్తి, మాదరాజుగూడూరు, ఆ మంచర్ల,దొంతాలి,గొల్లకందుకూరు, కం దమూరు, వెల్లంటి, ములుమూడి, దేవర పాలెం, కొండ్లపూడి, సౌత్ మోపూరు, పెద్దచెరుకూరులో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఆయనచెప్పారు.కొనుగోలు కేంద్రాల్లో కొనుగోళ్లకు సంబంధించి సిబ్బందిని నియమించి అన్ని ఏర్పాట్లు చేసి నట్లుచెప్పారు. రైతులందరూ ఈ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

నియోజకవర్గంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు: జాయింట్ కలెక్టర్

ఆత్మకూరు,ఫిబ్రవరి28,ప్రభాతవార్త: ఆత్మకూరు నియోజకవర్గంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు జాయింట్ కలెక్టర్ కార్తీక్ తెలిపారు. ఆత్మకూరు నియోజకవర్గంలోని గ్రామాలవారీగా రైతులకు అందుబాటులో ఉండేలా ఈ కొనుగోలు కేంద్రాలు పనిచేస్తాయన్నారు. మండలంలోని మహిమలూరు నువ్వురుపాడు, ఆత్మకూరు మున్సిపాల్టీ, వాసిలి, వెన్నవాడ, కరటంపాడు, బట్టేపాడు మురగళ్ళ, అప్పారావుపాళెం, బోయిళ్ళ చిరువెళ్ళ, సి.హెచ్.యడవల్లి లోను, అనంతసాగరం మండలంలో అనంతసాగరం-1, రేవూరు, దేవరాయపల్లి బిట్-1, మినగల్లు, లింగంగుంట, కొత్తపల్లి, అమానుచిరువెళ్ళ,వరికుంటపాడు, పాతాళపల్లి, పడమటికంభంపాడు, చిలకలమర్రి, అనంతసాగరం-2, ఏఎస్‌పేట మండలంలోని కొండమీదకొండూరు, పెద్దబ్బీపురం,గుడిపాడు,జమ్మవరం, శ్రీకొలను, గుంపర్లపాడు, అనుమసముద్రం, రాజవోలు, చిరమన, సంగం మండలంలోని అన్నారెడ్డిపాళెం, సిద్ధీపురం, పడమటిపాళెం, దువ్వూరు, వంగల్లు, మర్రిపాడు, తరుణవాయి, కొరిమెర్ల , పెరమన, సంగం-1,3,మర్రిపాడు మండలంలోని బూదవాడ, భీమవరం, చేజర్ల మండలంలోని చేజర్ల మండల పరిధిలో చేజర్ల, కోటితీర్థం, మామిడూరు, నాగులవెల్లటూరు, పాతపాడు, పెరుమాళ్ళపాడు, తిమ్మాయపాళెం, పేడూరు, తూర్పుపల్లి, యనమదల, ఏటూరు గ్రామాల్లో కొనుగోలు కు సంబంధించి సిబ్బందిని నియమించి అన్ని ఏరాపటు చేశామన్నారు. ఈ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని జెసి కోరారు.

కందుకూరు నియోజకవర్గంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు: జాయింట్ కలెక్టర్ కార్తీక్

కందుకూరు, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త : జిల్లావ్యాప్తంగా 298 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు జాయింట్ కలెక్టర్ కార్తీక్ తెలిపారు. కందుకూరు నియోజకవర్గంలో గ్రామాలవారీగా రైతులకు అందుబాటులో వుండేలా ధాన్యం కొనుగోలు కేంద్రాలు పనిచేస్తాయని ఆయన చెప్పారు.

గూడ్లూరు మండలంలో....గుడ్లూరు1, దరకనిపాడు,
కందుకూరు మండలంలో....మోపాడు, మహదేవపురం, ఓగూరు, పలుకూరు
లింగసముద్రం మండలంలో...చినపావని, మొగిలిచర్ల, తూనుగుంట, ఎర్రారెడ్డిపాలెం
ఉలవపాడు మండలంలో....ఉలవపాడు, చాగొల్లు

వలేటివారిపాలెం మండలంలో...పోకూరు, వలేటివారిపాలెం కొనుగోలు కేంద్రాల్లో కొనుగోళ్లకు సంబంధించి సిబ్బందిని నియమించి అన్ని ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు.రైతులందరూ ఈ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

డిప్యూటీ మేయర్ తాహసీన్ ను అభినందించిన మదీనవాచ్

అధినేత డాక్టర్ షేక్ ఇంతియాజ్..

నెల్లూరు కార్పొరేషన్,ఫిబ్రవరి 28,ప్రభాతవార్త: నెల్లూరు నగరపాలక సంస్థ కార్యాలయంలోని డిప్యూటీ మేయర్‌ఛాంబర్‌లో శుక్రవారం తాహసీన్ డిప్యూటీ మేయర్‌గా బాధ్యతలు స్వీకరించారు. సందర్భంగా ఆమెకు అంతర్జాతీయ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ స్టేట్ చీఫ్ జనరల్ సెక్రెటరీ ,మ దిన వాచ్ అధినేత డాక్టర్ లయన్ షేక్ ఇంతియాజ్ ప్రత్యేకంగా అభినందించారు.

సైన్స్ పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి

వరికుంటపాడు, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త సైన్స్ పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కుమ్మిత శ్రీనివాసులురెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని పెద్దిరెడ్డిపల్లి, వరికుంటపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు సైన్స్ పట్ల అవగాహన కలిగి ఉండాలని, వైజ్ఞానిక అంశాలపై దృష్టి సారించాలని సూచించారు. ప్రజలలో మూఢ విశ్వాసాలను తొలగించి విజ్ఞానం వైపు నిలపడమే జనవిజ్ఞాన వేదిక ఆశయంగా పేర్కొన్నారు. విద్యార్థుల ఆలోచనల నుంచే ఆవిష్కరణలు తయారవుతాయని పేర్కొన్నారు. పిల్లలకు క్విజ్, వక్తృత్వం పోటీలు నిర్వహించి విజేతలకుబహుమతులుఅందజేశారు. వరికుంటపాడు ఉన్నత పాఠశాల ఇన్‌ఛార్జీ ప్రధానోపాధ్యాయులు మౌలాలి,మండలజనవిజ్ఞాన వేదిక అధ్యక్షులు చలంరమణయ్య,ఉపాధ్యా యులు రావిళ్ళ నాగార్జున, సుజిత్ కుమారి, చంద్రమౌళి, రాజమోహన్‌రెడ్డి, ఎస్వీఎస్‌ప్రసాద్,సుభద్ర,పోలు బోయిన ఉప్పుకొండయ్య యాదవ్,రంగయ్య, గోపి,శ్రీహరి,చిన్నరామయ్య, జలీల్ సుల్తాన్, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేసిన వెండిదండి వెంకటేశ్వర్లు

వరికుంటపాడు, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త ఉపాధ్యాయుడిగా తన 41 సంవత్సరాల వృత్తిలోఎంతో మంది విద్యార్థుల భవిష్యత్తుకు మంచి బాటలు వేసిన వ్యక్తి వెండిదండి వెంకటేశ్వరరెడ్డి అని వరికుంటపాడు తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు చంద్ర మధుసూదన్‌రావు, జడ్పీటీసీ సభ్యులు రావెల నాగేంద్ర, మండల తెలుగు యువత అధ్యక్షుడు మజ్జే లక్ష్మీ నారాయణ ,ఎంఈఓ-2 మస్తాన్ వలి, ఎంఈఓ-2 రమణయ్యలు అన్నారు. మండలంలోని నార్త్ కొండాయపాలెం ఉన్నత పాఠశాల సోషల్ ఉపాధ్యాయుడు వెండిదండి వెంకటేశ్వర్లురెడ్డి ఉద్యోగ విరమణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన చేసిన సేవలను వక్తలు కొనియాడారు.ఉపాధ్యాయులు, బంధుమిత్రులు, కుటుంబ సభ్యులుఆత్మీయులు వెండిదండి వెంకటేశ్వర్లురెడ్డి, సతీమణి కరుణశ్రీలను ఘనంగా సన్మానించారు. విద్యార్థులు ప్రదర్శించిన ప్రదర్శనలు ఎంతో ఆకట్టుకున్నాయి. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుబ్బయ్య, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కుమ్మిత శ్రీనివాసులురెడ్డి, ఈవోఆర్డీ నాగూర్ వలి, కృష్ణంరాజు పల్లి సర్పంచ్ నారాయణ, టీడీపీ నేతలు నాదెండ్ల రాజేంద్ర, వెంగయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇన్‌ఫాంట్ జీసస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో సైన్స్ దినోత్సవ వేడుకలు

వింజమూరు, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త వింజమూరులోని ఇన్ఫాంట్ జీసస్ ఇంగ్లీషన మీడియం పాఠశాలలో శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ ఐజాక్ ఆధ్వర్యంలో విద్యార్థులు తయారు చేసిన పలు సైన్స్ నమూనాలను ప్రదర్శింపజేశారు. ఈ నమూనాలలో విద్యార్థుల యొక్క నైపుణ్యం మేధాశక్తి బయటపడిందన్నారు. అంతే కాకుండా సైన్స్ పట్ల విద్యార్థులకు ఉన్న ఆసక్తి కనిపించిందన్నారు. చిన్నారులే ఇలాంటి సాంకేతికపరమైన నమూనాలను తయారు చేస్తూ భవిష్యత్తులో ఎంతో ఉన్నత స్థాయిని పొందగలరని ఆయన తెలిపారు. ప్రపంచ సైన్స్ రంగంలో సీవీ రామన్ స్వశక్తితో ఎదిగి భారత దేశపు కీర్తి బావుటను ఎగురవేశారన్నారు. ఆయన స్వయంగా తయారు చేసిన రామన్ ఎఫెక్ట్ సిద్ధాంతానికి నోబెల్ బహుమతి కూడా పొందారన్నారు. ఆయనకు గుర్తుగా జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28వ తేదీన నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బసవచారి, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు ఉన్నారు.

కోవూరు నియోజకవర్గంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు

జాయింట్ కలెక్టర్ కార్తీక్

కోవూరు,**ఫిబ్రవరి 28, ప్రభాతవార్త :** జిల్లావ్యాప్తంగా 298 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేసినట్లు జాయింట్ కలెక్టర్ కార్తీక్ తెలిపారు. కోవూరు నియోజకవర్గంలో గ్రామాలవారీగా రైతులకు అందుబాటులో వుండేలా ధాన్యం కొనుగోలు కేంద్రాలు పనిచేస్తాయని ఆయన చెప్పారు.

కోవూరుమండలంలో... పాటూరు, పడుగుపాడు 1, కోవూరు 3, కోవూరు 4, చెర్లోపాలెం, వేగూరు, పోతిరెడ్డిపాలెం, లేగుంటపాలెం, ఇనమడుగు, ఇనమడుగు 3. బుచ్చిరెడ్డిపాలెం మండలంలో వవ్వేరు 1, శ్రీపురంధరపురం, పెనుబల్లి, పంచేడు, మునులపూడి, మినగల్లు, జొన్నవాడ, చెల్లాయపాలెం, ఇస్కపాలెం 3, ఇస్కపాలెం 1, నాగమాంబపురం, రేబా ల1,2, దామరమడుగు 1, కాలయకాగోల్లు.

విడవలూరు మండలంలో... విడవలూరు 1,2 పార్లపల్లి, ముదివర్తి, అన్నారెడ్డిపాలెం, ఊటుకూరు 1, చౌకిచర్ల, దంపూరు, గద్దెలదిన్నె, రామతీర్థం, రామచంద్రాపురం, వావిళ్ల.

ఇందుకూరుపేట మండలంలో ఇందుకూరుపేట బిట్ 1,2, కొమరిక, జిపి రావూరు, కొరుటూరు, లేబూరు బిట్ 2, జిపి జేజే పేట, మైపాడు 1, పున్నూరు (మూలపాడు), సోమరాజుపల్లి, లేబూరుబిట్ 1, పల్లిపాడు.

కొడవలూరు మండలంలో....అల్లూరుపాడు, నార్తురాజుపాలెం, కొడవలూరు, గుండాలమ్మపాలెం, దామేగుంట, తలమంచి, కమ్మపాలెం, గౌతమినగర్, గండవరం, కొత్తవంగల్లు, రేగడిచెలిక, మిక్కిలంపేట, యల్లాపాలెం1,2. కొనుగోలు కేంద్రాల్లో కొనుగోళ్లకు సంబంధించి సిబ్బందిని నియమించి అన్ని ఏర్పాట్లు చేసినట్లుచెప్పారు.రైతులందరూ ఈకొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఉదయగిరి నియోజకవర్గంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు జాయింట్ కలెక్టర్ కార్తీక్

ఉదయగిరి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త జిల్లా వ్యాప్తంగా 298 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు జాయింట్ కలెక్టర్ కార్తీక్ తెలిపారు. ఉదయగిరి నియోజకవర్గంలో గ్రామాల వారీగా రైతులకు అందుబాటులో ఉండేలా ధాన్యం కొనుగోలు కేంద్రాలు పని చేస్తాయని ఆయన చెప్పారు. సీతారామపురం మండలంలో మారంరెడ్డిపల్లి ఆర్‌బీకే నందు ఉదయగిరి మండలంలో గుడినరవ/ తిరుమలాపురం పంచాయతీలోని ఆర్‌బీకే నందు, వరికుంటపాడు మండలంలో వరికుంటపాడు ఆర్‌బీకే నందు, వింజమూరు మండలంలో చాకలకొండ, గుండెమడకల ఆర్‌బీకే నందు, జలదంకి మండలంలో అన్నవరం(చౌడవరం), బ్రాహ్మణక్రాక 1,2 దామదల, చిన్న క్రాక, గుట్టుపల్లి, జలదంకి 1,2 జమ్మలపాలెం, కమ్మవారిపాలెం, సోమవరప్పాడు, దుత్తులూరు, కలిగిరి తదితర మండల కేంద్రాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయనతెలిపారు.

కొండాపురం మండలంలోః గరిమెనపెంట, సాయిపేట, కొమ్మి కొనుగోలు కేంద్రాల్లో కొనుగోళ్లకు సంబంధించి సిబ్బందిని నియమించి అన్ని ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. రైతులందరూ ఈ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకవోఆలని ఆయన తెలిపారు.

ఉదయ కాళేశ్వర స్వామి తెప్పోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే

కొడవలూరు **ఫిబ్రవరి28,ప్రభాతవార్త:** మండలం గండవరం గ్రామంలోని గంగ పార్వతి సామెత ఉదయ కాళేశ్వర స్వామి వారి తెప్పోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి స్వామి వారిని దర్శించుకున్నారు. మాట్లాడుతూ గండవరం శివాలయం ఎంతో విశిష్టిత కలిగిన చారితాత్మక శైవ క్షేత్రమని అభివర్ణించారు. చోళరాజుల కాలం నాటి శతాబ్దాల చరిత్ర కలిగిన ఉదయ కాళేశ్వర స్వామి ఆలయంలో భక్తులకు మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తానన్నారు. గ్రామీణ ప్రాంతాలలో నిర్వహించే ఇటువంటి ధార్మిక ఉత్సవాలతో దైవిక చింతనతో పాటు గ్రామ ఐక్యతకు దోహదం చేస్తాయని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పౌర సరఫరా కార్పొరేషన్ డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభి రామిరెడ్డి, వేమిరెడ్డి విజయ భాస్కర్ రెడ్డి, టిడిపి నాయకులు ఆవుల వాసు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సేవకుడు ఎమ్మెల్యే కాకర్ల సురేష్

ఉదయగిరి నియోజకవర్గ బీజేపీ ఇన్‌ఛార్జీ కదిరి రంగారావు

**వింజమూరు, ఫిబ్

ఆప్కాస్ రద్దు చేస్తే, మున్సిపల్ కార్మికుల్ని పర్మినెంట్ చేయాలని కలెక్టరేట్ వద్ద ధర్నా

నెల్లూరు కలెక్టరేట్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో ఆప్కాస్ రద్దు చేసి, ఔట్సోర్సింగ్ కార్మికులను ప్రైవేటు ఏజెన్సీలకు అప్పగించే చర్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా కార్యదర్శి కే. పెంచల నరసయ్య మాట్లాడుతూ ఇటీ వల జరిగిన రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో ఆప్కాసులో ఉన్న ఔట్సోర్సింగ్ కార్మికులను ఆప్కాసు రద్దు చేసి, ప్రైవేట్ ఏజెన్సీలకు అప్పగించాలని తీర్మానం చేశారు. దీనిని వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. గతంలో మున్సిపల్ కార్మికులకు కాంట్రాక్టు, దళారీ వ్యవస్థ ఉండడం వలన సక్రమంగా జీతాలు అందేటివి కావు. రెండు, మూడు నెలలకు ఒకసారి ఇచ్చేవారు, ఉద్యోగ భద్రత ఉండేది కాదు. దీని వలన కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడం జరిగింది. గత ప్రభుత్వం మధ్య దళారులు లేకుండా ప్రభుత్వ ఆధ్వర్యంలో ఆప్కాసును ఏర్పాటు చేశారు. దీనివలన మున్సిపల్ కార్మికులకు ఒకటో తారీకున జీతాలు, ఉ ద్యోగ భద్రత ఉన్నది. దీనిని రద్దు చేస్తే దీని కంటే మెరుగైన వ్యవస్థను తీసుకుని రావాలి, అంతే తప్ప మర లా కాంట్రాక్టర్లకు అప్పజెప్పతామని చెప్పడం దారుణం. రాష్ట్రంలో కొత్తగా కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇస్తారని, దశల వారీగా మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేస్తారని మున్సిపల్ కార్మికులు ఎంతగానో ఆశించారు. కానీ మరలా పాత వ్యవస్థని తీసుకొని వస్తామని, ప్రైవేటు ఏజెన్సీలకు అప్పగిస్తామని చెప్పడం అంటే మున్సిపల్ కార్మికులను ఇబ్బం దులకు గురి చేయడమే. మున్సిపల్ కార్మికులు మున్సిపాలిటీలను పరిశుభ్రం చేసి, ప్రజల అవసరాలు తీర్చ డమే కాకుండా, ప్రజారోగ్యాన్ని పర్యావరణాన్ని పరిరక్షించడానికి వారి ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రజలకు సేవలు చేస్తున్నారు. కాబట్టి రాష్ట్ర క్యాబినెట్ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని, ఆప్కాస్ రద్దు చేస్తే, మున్సిపల్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతామని అన్నారు. అనంతరం కలెక్టరేట్ ఏవోకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో జిల్లా అ ధ్యక్షురాలు కామాక్షమ్మ, నాయకులు అశోక్, సుజాత, వజ్రమ్మ, భాగ్యమ్మ, కొండమ్మ, శ్రీనివాసులు, బాలు, కొండమ్మ, చెన్నయ్య, మారుతి, సలోమి, దానియేలు తదితరులు పాల్గొన్నారు.

నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు : ఎంపీడీవో

కొడవలూరు, విడవలూరు ఫిబ్రవరి 28 ప్రభాత వార్త మండలంలోని రామన్నపాలెం సచివా లయంని ఎంపీడీవో సుబ్బారావు ఆకస్మికంగా శుక్రవారం తనిఖీలు నిర్వహిం చారు. ప్రభుత్వ సర్వేల పట్ల సచివాలయ సిబ్బందికి తగు ఆదేశములు జారీ చేయడం జరిగింది. విధులు పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదేవిధంగా ఇంటి పన్నులు వేగవంతంగా వసూలు చేయాలని ఆదేశించారు. పంచాయతీ కార్యదర్శి సురేష్ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

చక్రికాశ్రీ చౌదరికి పలువురు అభినందనలు

కావలిరూరల్, ఫిబ్రవరి28 ప్రభాతవార్త కావలి పట్టణానికి చెందిన చిన్నారి చక్రికాశ్రీ చౌదరి మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీశైలం దేవస్థానంనందు స్టేజిపై నమ శ్శివాయ అనే భక్తిపాటకు నృత్యంచేసి ఎంతోమంది భక్తులను, ప్రజలను మెప్పించి పలువురి అభినందనలు పొందడం జరిగింది. తన ప్రతిభకు ప్రశంశాపత్రం, మెమెంటోలుకూడా పొందడం జరిగింది. గత 5 సంవత్సరాలుగా భరతనాట్యంలో ఎన్నో ప్రశంశాపత్రాలు, మెమెంటోలుకూడా అందుకోవడం జరిగింది. తన గురువుచేతులమీదుగా కూడా ఎన్నో ప్రశంశాపత్రాలు, మెమెంటోలు అందుకోవడం జరిగింది.

2వ తేది ఉచిత కంటివైద్యశిబిరం

కావలిరూరల్, ఫిబ్రవరి28 ప్రభాతవార్త కావలి పట్టణం రామ్మూర్తిపేటలోని శ్రీషిరిడిసాయిబాబా మందిరం నందు కావలి రోటరీక్లబ్ ఆధ్వర్యంలో సుశీల నేత్రాలయంవారి సహకారంతో ఈ నెల 2వ తేది ఆదివారం ఉచితకంటి వైద్యశిబిరాన్ని నిర్వహించడం జరుగుతుందని రోటరిక్లబ్ బాధ్యులు, ప్రాజెక్టుఛైర్మన్ డాక్టర్ కె.మాధవరెడ్డి, కావలి రోటరీక్లబ్ ప్రెసిడెంట్ స్వర్ణలత, సెక్రటరి మొగల్‌సలీంబేగ్‌లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలియచేశారు. ఈ కంటివైద్యశిబిరంనందు కంటికి సంబంధించిన అన్ని వైద్యపరీక్షలు ఉచితంగా నిర్వహించి, ఉచితంగా మందులు ఇవ్వడం జరుగుతుందని తెలియచేశారు. అవసరమైనవారికి ఉచితంగా ఆరోగ్యసేవ ద్వారా కంటి ఆపరేషన్లు చేయడం జరుగుతుందని తెలియచేశారు. ఈ అవకాశాన్ని కావలి డివిజన్‌లోని ప్రజలు సద్వినియోగపర్చుకోవాలని కోరారు.

గ్రామాలను చెత్తరహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలి

కావలిరూరల్, ఫిబ్రవరి28 ప్రభాతవార్త గ్రామాలలోని ఎస్‌డబ్ల్యుపిసి సెంటర్లను ఉపయోగంలోనికి తీసుకువచ్చి గ్రామాలను చెత్తరహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలని కావలి డిఎల్‌పిఒ మాధవిలత తెలియచేశారు. కావలి రూరల్ మండలం మన్నంగిదిన్నె గ్రామంలోని లోకల్ ట్రైనింగ్ సెంటర్‌నందు శుక్రవారం కావలి డివిజన్ పరిధిలోని విస్తరణ అధికారులకు కావలి డిఎల్‌పిఒ మాధవిలత ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమంలో ఆమె గ్రామాలను చెత్తరహిత గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు పలు సూచనలు, సలహాలు తెలియచేయడం జరిగింది. కావలి మండల విస్తరణాధికారి షేక్.అబ్దుల్‌సమద్, మన్నంగిదిన్నె సర్పంచ్ చలంచర్ల ప్రభాకర్‌రెడ్డి, కార్యదర్శి డి.గీత, కావలి డివిజన్‌లోని విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

పశువుల్ని ఇష్టాను సారం రోడ్డులపైకి వదలకండి

సంగం ఫిబ్రవరి 28 ప్రభాతవార్త పశువుల్ని ఇష్టాను సారంగా రోడ్డులపైకి వదలడం వల్ల ప్రమాదాలు జరుగు తున్నాయని దయచేసి పశువుల్ని రోడ్డుపైకి వదల వద్దని డివిజనల్ పంచాయితీ అధికారి షేక్ నయింతాజ్‌హాసన్ తెలి పారు. మండలం సిద్దీపురం గ్రామంలో భద్రత జాతీయ -రాష్ట్ర రహదారులపై సంచరిం చు పశువుల కారణంగా జరుగు ప్రమాదాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. పశువుల కొమ్ములకు రేడియం స్టిక్కర్స్ అతికించాలని ఆయన రైతులకు అవగాహన కల్పించారు. సెక్రటరీ శ్రీనివాసులురెడ్డి, టి.ఉదయ్‌లు ,రైతులు పాల్గొన్నారు.

ముగిసిన జాతీయ సైన్సుదినోత్సవ వారోత్సవాలు

కావలిరూరల్, ఫిబ్రవరి28 ప్రభాతవార్త నోబెల్ బహుమతి గ్రహీత ప్రముఖ భారతీయ భౌతికశాస్త్రవేత్త సర్ సివిరామన్ ఎఫెక్ట్ కనుగొన్న ఫిబ్రవరి 28వ తేది శుక్రవారం జాతీయ సైన్సుదినోత్సవం సందర్భంగా కావలి పట్టణం జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో స్థానిక ఆర్‌డిఒ కార్యాలయంలో ఉన్న రెడ్‌క్రాస్ భవనంనందు ఫిబ్రవరి 21వ తేది నుండి 28వ తేదివరకు వ్యాసరచన, చిత్రలేఖనం, వక్తృత్వ, సందేశాత్మకపాటలు, నృత్యపోటీలు, వైజ్ఞానిక ప్రదర్శనలు, విచిత్రవేషధారణ పోటీలు 6, 7 తరగతులనుండి జూనియర్ల విభాగంలో,8,9, 10 తరగతుల నుండి సీనియర్లుగా అత్యంత ఉత్సాహంతో విద్యార్థులు పాల్గొనడం జరిగింది. జనవిజ్ఞానవేదిక పట్టణ అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు అధ్యక్షతన సివి రామన్ చిత్రపటానికి పూలమాలలువేసి సైన్సుడే ఉత్సవాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆనంద్ మల్టిస్పెషాలిటి హాస్పిటల్ డాక్టర్ ఆనంద్ మాట్లాడారు. బాలలు శాస్త్రీయధృక్పథాన్ని చిన్ననాటినుంచే అలవర్చుకోవాలన్నధ్యేయంతో జనవిజ్ఞానవేదిక 30 సంవత్సరాలనుండి సైన్సుదినోత్సవాన్ని ఎంతో ఉత్సా హంతో జరుపుతూ సమాజంలో శాస్త్రీయ చైతన్యం పెంపొందించే ధృక్పథంతో ముందుకు సాగడం అభినందనీ యమని తెలియచేశారు. జనవిజ్ఞానవేదిక గౌరవ అధ్య క్షులు డాక్టర్ బెజవాడ రవికుమార్ మాట్లాడారు. సర్ సివిరామన్ బాల్యంనుండే ప్రకృతిని పరిశీలించడం కొత్తవిధానంలో ఆలోచించి కొత్తవిషయాలు కనుగొనేలా ఉండావదని అదే ఆయన రామన్‌ఎఫెక్ట్‌ను కనుగొ నేందుకు కారణమైందన్నారు. జెవివి కార్యవర్గ సభ్యులు డాక్టర్ పి.శివప్రసాద్ సైన్సుదినోత్సవపోటీల విజేతల బహుమతలకు దాతగా ముందుకు వచ్చి నందుకు జనవిజ్ఞానవేదిక ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలి యచేసింది. పట్టణ జనవిజ్ఞానవేదిక ప్రధాన కార్యదర్శి గాదిరెడ్డిహరనాథ్,కోశాధికారి టి.సుబ్బరామశర్మ, డాక్టర్ శివప్రసాద్, డాక్టర్ మనోహర్‌బాబు, జెవివి కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

పదవ తరగతి విద్యార్థులకు ఎడ్యుకేషనల్ అకాడమి బంపర్ ఆఫర్

కోవూరు ఫిబ్రవరి 28 ప్రభాతవార్త : కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ పాఠశాలకు చెందిన పదవ తరగతి విద్యార్థులు రానున్న పదవ తరగతి పరీక్షల్లో 590 మార్కులు సాధిస్తే పచ్చిపాల రామనాథమ్మ ఎడ్యుకేషనల్ అకాడమి ద్వారా లక్ష రూపాయలు నగదు బహుమతి అందజేయడం జరుగుతుందని విద్యార్థినుల హర్షధ్వానాల మధ్య పచ్చిపాల రామనాథమ్మ ఎడ్యుకేషనల్ అకాడమికార్యదర్శిడాక్టర్ మల్లికార్జునరెడ్డి ప్రకటించారు. అదేవిధంగా 590 మార్కులు ఎంతమంది సాధించినా వారందరికీ ఒక్కొరికి లక్ష రపాయలు బహుమతి అందజేస్తామన్నారు. అదేవిధంగా బయాలజీలో బుల్లి శాస్త్రవేత్తలుగా మారే వారికి తమ ట్రస్టు ద్వారా వారిలో దాగ ఇఉన్న పైపుణ్యాలు మరింత వెలికి తీసేలా తగు చొరవ తీసుకుంటాని ఈ సందర్భగ ఆయన తెలియజేశారు. ప్రతి విద్యార్థి పోటీతత్వాన్ని అలవరుచుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. విక్రమ సింహపురి యూనివర్శిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సీహెచ్ కిరణ్మయి పాఠశాల ప్రధానోపాధ్యాయులుటి. ఝాన్సీరాణి, ఎంపీడీవో శ్రీహరిరెడ్డి, బుచ్చి తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంఈవో రహీమ్ సైన్స్ ఉపాధ్యాయులు కె. భారతి, డి. శైలజ, ఈ. రాజేశ్వరి, తదితరులు ఉన్నారు.

వైజ్ఞాపిక స్ఫూర్తిని పెంపొందించుకోవాలి

కోవూరు ఫిబ్రవరి 28 ప్రభాతవార్త : ప్రతీ ఇంజనీరింగ్ విద్యార్థి మారుతున్న కాలానికి అనుగుణంగా వైజ్ఞానిక స్ఫూర్తిని పెంపొందించుకుని వివిధ సాంకేతికతలపై పట్టు సాధించాలని ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సందీప్‌కుమార్ తెలిపారు. కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో నేషనల్ సైన్స్‌డే వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం దేశ వ్యాప్తంగా 30 లక్షల పైగా ఇంజనీరింగ్ గ్రాబ్యుయేట్లు వివిధ విశ్వవిద్యాలయాల నుంచి బయటకు వస్తున్నారన్నారు. వారిలో కేవలం 50 వేల నుంచి లక్ష మందికి మాత్రమే ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాలు పెంపొందించుకోవాలన్నారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ సుబ్బారావు మాట్లాడుతూ నేటి ఆధునిక శాస్త్ర పరిజ్ఞానమంతా పురాతన వేదాల్లో లభ్యమవుతుందన్నారు. రసాయన, భౌతిక, గణిత, కగోళ, జ్యోతిష్య శాస్త్రాలు వేదాలకు నిలయాలన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని విద్యార్థులు వైజ్ఞానిక స్ఫూర్తిని అలవరుచుకోవాలన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో కళాశాల ఎస్‌అండ్‌హెచ్ విభాగాధిపతి డాక్టర్ పీఎం కిషోర్ పలు సూచనలు చేశారు. ఏర్పాటు చేసిన పలు సైన్స్ మోడల్స్ ప్రతి ఒక్కరిని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు.

విద్యార్థుల్లో సామాజిక స్పృహ అవసరం

కోవూరు ఫిబ్రవరి 28 ప్రభాతవార్త : కోవూరులోని కోనమ్మతోటలో ఉన్న న్యూలిటిల్ ఫ్లవర్ ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో శుక్రవారం జాతీయ విజ్ఞాన దినోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్‌ను మండల విద్యాశాఖ అధికారి రహీమ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ప్రాథమిక దశ నుంచి ఉన్నత శిఖరాలు చేరుకోవాలని ఆకాంక్ష తప్పనిసరిగా ఉండాలన్నారు. కలలు కనడమే కాకుండా వాటిని సాకారం చేసుకునే దిశగా ముందుకు సాగాలన్నారు. శాస్త్రవేత్తలను ఆదర్శంగా తీసుకుని ఉపాధ్యాయులు చెప్పే ప్రతి అంశాన్ని ఆకళింపు చేసుకుని వారిని గౌరవించాలన్నారు. కరస్పాండెంట్ వై. నందకిషోర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి విజ్ఞాన సమపార్జనతో పాటు శాస్త్రవేత్తల పుస్తకాలను చదవాలన్నారు. కష్టపడి కాకుండా ఇష్టపడి చదవి ఉన్నత శిఖరాలు చేరుకోవాలన్నారు. తమ తల్లిండ్రులు కష్టాలను మరువవద్దని ఎగిదే కోద్ది ఒదిగి ఉండాలన్నారు. పాఠశాల డైరెక్టర్ అనిత మాట్లాడుతూ చిన్న వయస్సు నుంచే ప్రతి ఒక్క రూ మంచి అలవాటు నేర్చుకుని క్రమశిక్షణతో జీవితాన్ని బంగారుమయం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సైన్స్ ప్రయోగాలు అధికారులతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జి. కోటయ్య, పాఠశాల ఇన్‌చార్జి బాలు, ప్రధానోపాధ్యాయిని విజయ, కళ్యాణి, తదితరులు ఉన్నారు.

పనిచేయని ధాన్యం కొనుగోలు కేంద్రాలు

కోవూరు ఫిబ్రవరి 28 ప్రభాతవార్త : కోవూరు మండలంలోని పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలు ధాన్యాన్ని కొనుగోలు చేయడం లేదని సీపీఎం జిల్లా నాయకుడు శేషయ్య ఆవేదన వ్యక్తం చేశారు. కోవూరులోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట శుక్రవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాటూరు, పోతిరెడ్డిపాలెం గ్రామాల్లో రైతులు తాము పండించిన పంటను దళారుల ద్వారా అమ్ముకునే దుస్థితి ఏర్పడిందన్నారు. కూటమి ప్రభుత్వం ప్రతి గింజను కొనుగోలు చేస్తామని చెప్పడం తప్ప ఆచరణలో కొనుగోలు జరగడం లేదన్నారు. గ్రామస్థాయిలో ధాన్యం ఆరబోసుకునేందుకు కళ్లాలు లేకపోవడంతో దళారులు చెప్పిన రేటుపుట్టి 17 వేలకు రైతులు అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. అధికార పార్టీ ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలు ఇప్పటి వరకు మిల్లుల వద్ద బ్యాంక్ గ్యారెంటీ తీసుకోలేదన్నారు. కూటమి ప్రభుత్వం నోటి మాటలు తప్ప ఆచరణలో ఏమీ జరగలేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ధాన్యం కొనుగోలు చేయాలని కోరారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ నాజర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు నాయకులు ఎస్‌కే బాబు, శ్రీకాంత్‌రెడ్డి, సురేష్, రమణయ్య, చాన్‌బాషా, భాస్కర్, శ్రీనివాసరావు, విజయకుమార్, తదితరులు ఉన్నారు.

మానవ సంక్షేమం కోసం సైన్సు పరిశోధనలు విద్యార్థులు చేపట్టాలి

కోవూరు ఫిబ్రవరి 28 ప్రభాతవార్త కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ పాఠశాల సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన సైన్స్ ప్రదర్శను మండల విద్యాశాఖ అధికారి-2 వై.చెంచులక్ష్మమ్మ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటువంటి సైన్సు ప్రదర్శన వలన విద్యార్థుల్లో దాగివున్ననైపుణ్యాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందన్నారు. సైన్సు మానవాళికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. సైన్సు ప్రదర్శనలో విద్యార్థులు చేపటన అనేక అంశాలు జిల్లాస్థాయికి ఎంపికచేసేలా ఉన్నాయన్నారు. మానవుని జీవితంలో సైన్సు పూర్తిగా మిళితమై ఉందన్నారు. విద్యార్థులు మానవ సంక్షేమం కోసం సైన్సు పరిశోదన చేపట్టేలా ప్రేరేపించడమే ఈ సైన్సు దినోత్సవం యొక్క ప్రధాన లక్ష్యమన్నారు. విద్యార్థుల్లో సైన్సు పట్ల ఆసక్తి, కొత్త విషయాలు నేర్చుకోవాల్న తపన ప్రయోగాలుచేసే చొరవ ఉండాలని వాటిని ప్రోత్సహించడమే తమ ప్రధాన ధ్యేయమన్నారు. విద్యార్థులను సృజనాత్మక పంథాలోకి సైన్సదినోత్సవ సంబరాలు ఎంతగానో తోడ్పడుతాయన్నారు. పాఠశాల విద్యార్థులు చేపట్టినప్రాజెక్టులు అందర్నీ ఆకట్టుకొంది. అంతకముందు సి.వి. రామన్ చిత్రపటానికి ప్రధానోపాధ్యాయురాలు టి. ఝాన్సీరాణి, పూలమాలలు వేసి ఘనని వాళులర్పించారు. సైన్స్ ఉపాధ్యాయులు కె. భారతి, డి. శైలజ, ఈ. రాజేశ్వరి, తదితరులు ఉన్నారు.

సర్వేలు వేగవంతం చేయాలి

కోవూరు ఫిబ్రవరి 28 ప్రభాతవార్త : మండలంలోని అన్ని గ్రామ సచివాలయాల్లో పనిచేస్తున్న ఉద్యోగులు చేపడుతున్న వివిధ సర్వేలను మరింత వేగవంతం చేసి సకాలంలో పూర్తి చేసేలా ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎంపీడీవో శ్రీహరిరెడ్డి అన్నారు. కోవూరు మండలం వేగూరు గ్రామ సచివాలయాన్ని శుక్రవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. మాట్లాడుతూ ప్రతి సచివాలయం ఉద్యోగి వారికి కేటాయించిన విధులు, బాధ్యతలను సక్రమంగా నిర్వహించాలన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం చూపే వారిపై శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం ఆయన సచివాలయ ఉద్యోగులకు పలు సూచనలు చేశారు.

జిఓ నెం 30ద్వారా భూములు క్రమబద్ధీకరణ

అనంతసాగరం,ఫిబ్రవరి28,ప్రభాతవార్త: 25పంచా య తీల్లో ప్రభుత్వం ఆనాధీన భూముల్లో 150నుంచి300 చదరపు గ జాల్లో ఇల్లు నిర్మించుకున్న వారికి ప్రభుత్వం జిఒ నెంబర్ 30ద్వారా భూముఏలను క్రమ బద్ధీకరణ చేస్తుందని మండల తహసిల్దార్ వై.సు భాషిణి తెలిపారు. తెల్ల రేషన్‌కార్డు కలిగిన వా రికి భూమి విలు వలో 15శాతం మినహాయింపు సౌకర్యం కల్పించి 50శాతం రిజిస్ట్రేషన్ చేయించి పత్రాలు అందజే స్తామ న్నారు. 2019అక్టోబర్ 16వ తేదీ కి ముందు ఇంటి వసతులు లేకుండా అ నాధారికంగా ప్రభుత్వ భూముల్లో 150నుంచి 300గజాల్లో తగాదాలు, ఆక్షేపణలు లేకుండా ఇల్లు నిర్మించుకుంటే మీదగ్గరలోని సచివాలయంలో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. పింకు రేషన్‌కార్డు కలిగిన వారు ఆక్రమించుకొని ఇల్లు నిర్మించు కుంటే 301 నుంచి400 చదరపు గజాల ఇల్లకు భూమి విలువ 200 రూపాయలు చలానా రూపంలో నగదు చెల్లించి 50శాతం రిజిస్ట్రేషన్ ఫీజుతో రిజిస్ట్రేషన్ చేయించి వారి పత్రాలను అందజేస్తామన్నారు. ఈ అవకాశాన్ని బిపిఎల్ కేటగిరిఎబిపిఎల్ కేటగిరిలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. 31నుండి డిసెంబర్2025వరకు ఈ అవకాశం ఉంటుందన్నారు. వివరాలకోసం రెవెన్యూ కార్యాలయంలో సంప్రదించాలని ఆమె తెలిపారు.

మేడం క్యూరీని విద్యార్థినులు ఆదర్శంగా తీసుకోవాలి

కోవూరు,ఫిబ్రవరి28 ప్రభాతవార్త : నోబెల్ బహుమతి గ్రహీత మేడం క్యూరీని విద్యార్థినులు ఆదర్శంగా తీసుకుని శాస్త్రవేత్తలుగా తయారు కావాలని విక్రమ సింహపురి యూనివర్శిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సీహెచ్ కిరణ్మయి తెలిపారు. కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ పాఠశాల ప్రాంగణంలో శుక్రవారం సైన్స్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహనీయుల జీవిత చరిత్రలను ప్రతి విద్యార్థిని మననం చేసుకోవడమే కాకుండా పఠన చేయాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. సైన్స్ అనేది మానవ జీవితంతో ముడిపడి ఉందన్నారు. ప్రాథమిక దశ నుంచే ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఎంచుకుని తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా దానిని సాధించే దిశగా ముందుకు సాగాలన్నారు. నోబెల్ బహుమతి గ్రహీత సర్ సీవీ రామన్ సైన్స్ పట్ల ఎంతో ఆసక్తి కనబరిచి వినూత్న ప్రయోగాలకు శ్రీకారం చుట్టారన్నారు. అటువంటి మహనీయుల జీవిత గాథలను ప్రతి విద్యార్థి ఆకళింపు చేసుకోవాలన్నారు. సైన్స్ అనేది మానవ జీవితంలో పూర్తిగా మిళితమై ఉందని అది ఎంతో ఉపయోగకరమని ఇటువంటి సైన్స్ ప్రయోగాల వలన విద్యార్థుల్లో దాగి ఉన్న అనేక నైపుణ్యాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంటుందన్నారు. ముఖ్యంగా ప్రాథమిక దశ నుంచే ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఎంచుకుని దానిని సాధించే దిశగా ముందుకు సాగాలన్నారు. సర్ సీవీ రామన్ చూపించే బాటలో విద్యార్థులు పయనించి ఉన్నత శిఖరాలు చేరుకోవాలని ఆకాంక్షించారు. ప్రాథమిక దశ నుంచి ప్రశ్నించే తత్వాన్ని , గమనించే తత్వాన్ని అలవరుచుకుని దానిని సాధించే దిశగా కృషి చేయాలన్నారు. తాను నెలకు ఒక పర్యాయం ఈ పాఠశాలకు వస్తానని, విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను మరింత పదును పెట్టేలా చూస్తానన్నారు. సైన్స్ అంటే అన్వేషించడం అని, రెండు సంవత్సరాలల్లోనే నోబెల్ బహుమతి సాధించిన డాక్టర్ సర్ సీవీ రామన్‌ను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. పచ్చిపాల రామనాథమ్మ ఎడ్యుకేషనల్ ట్రస్టు కార్యదర్శి డాక్టర్ పచ్చిపాల మల్లికార్జున్‌రెడ్డి మాట్లాడుతూ ప్రాథమిక దశ నుంచి ప్రతి విద్యార్థి బాల శాస్త్రవేత్తగా తయారు కావాల్సిన అవసరం ఉందన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా కంప్యూటర్లు, సెల్‌ఫోన్లు, స్మార్ట్ టీవీలు ఇవన్నీ నూతన సాంకేతికతను అలవరుచుకుని బాహ్య ప్రపంచంలోకి వచ్చాయన్నారు. వీటి పట్ల ఆసక్తి చూపి వాటిని ప్రయోజనకరంగా మనం మలుచుకోవాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. బాల సైన్స్ వేత్తలను తయారు చేసేందుకు తమ ఎడ్యుకేషనల్ అకాడమి ముందుకు వస్తుందని, కనీసం 20 మందిని ఎంపిక చేసి రెండు గ్రూపులుగా విభజించి త్వరలోనే బయాలాజికల్‌లో ప్రయోగశాలను ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామన్నారు. సైన్స్ పట్ల ప్రాథమిక దశ నుంచి అవగాహన చేసుకుని నూతన ప్రయోగాలకు పాఠశాలను వేదికగా మలుచుకోవాలని సూచించారు. ఇంకా ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులుటి. ఝాన్సీరాణి, ఎంపీడీవో శ్రీహరిరెడ్డి, బుచ్చి తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంఈవో రహీమ్‌లు పలు సూచనలు చేశారు. అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. అంతకముందు సి.వి. రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘననివాళులర్పించారు. ఈ సందర్భంగా గత సంవత్సరం పదవ తరగతిలో స్కూల్ టాపర్‌గా నిలిచిన టి. గాయత్రికి రూ. 50 వేలను, తర్వాత స్థానాలు సాధించిన ఎం. నాగజ్యోతికి రూ. 15 వేలు, ఎస్‌కే ఆలియాకు రూ. 15 వేలు, ఎం. అంజనా సౌమ్యకు రూ. 15 వేలు, యు. హేమశ్రీకి రూ. 15 వేలు, మెరిట్ స్కాలర్ షిప్‌లను పచ్చిపాల రామనాథమ్మ ఎడ్యుకేషనల్ అకాడమి ద్వారా కార్యదర్శి ఎం. మల్లికార్జునరెడ్డి అందజేశారు. అదేవిధంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌లో ఆరు మంది విద్యార్థులకు 21 వేల రూపయాలను నగదు బహుమతిగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు కె. భారతి, డి. శైలజ, ఈ. రాజేశ్వరి, తదితరులు ఉన్నారు.

నూతన జనరల్ ఇన్సూరెన్స్ పథకాన్

బుచ్చిలో ఘనంగా టైలర్ల దినోత్సవం

బుచ్చి ఫిబ్రవరి 28 ప్రభాతవార్త బుచ్చిరెడ్డిపాళెంలో ప్రపంచ టైలర్ల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మొదటగా పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం టైలర్స్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు పద్మావతి కళ్యాణ మండపంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టైలర్స్ మాట్లాడుతు రాజు కాలం నాటి నుండి టైలర్స్‌కు ఒక చరిత్ర ఉందని వారు తెలిపారు. ఎవ్వర్ని అందంగా చూపించాలన్నా టైలర్లు కుట్టే దుస్తులే ప్రధానం అని వారు తెలిపారు. అటువంటి టైలర్స్ వృత్తి కష్టాల కడలిలో కుట్టుమిట్టాడుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రెడిమేడీ వచ్చిన తరువాత తమకు కష్టాలు మొదలు అయ్యాయని ఆవేదన వ్యక్తంచేశారు. దేశంలో టైలర్ వృత్తిని నమ్ముకొని లక్షల కుటుంబాలు జీవిస్తున్నాయని చెప్పారు. ప్రభుత్వం స్పందించి టైలర్లను ఆదుకోవాలని ఎలక్ట్రసిటిలో కొన్ని యూనిట్లు తమకు రాయితీ ఇవ్వాలని వారు కోరారు. అన్ని వర్గాల ప్రజలను ఆదుకుంటున్న ఈ ప్రభుత్వం తమను కూడా ఆదుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో టైలర్స్ అసోసియేషన్ నాయకులుఎ-వన్‌మహేష్, రీజింట్ టైలర్‌రమణయ్య, యాక్స్‌టైలర్‌ప్రభాకర్, కృష్ణారెడ్డి, దేవా, సులోచనమ్మ, ఖాజామొహుద్దీన్, ఆర్‌కె టైలర్ గులామ్‌రసూల్ టైలర్లు పాల్గొన్నారు.

స్నేక్ స్టిక్ కనుగున్న వివేకానంద స్కూల్ విద్యార్థులు

బుచ్చి ఫిబ్రవరి 28 ప్రభాతవార్త బుచ్చిరెడ్డి పాళెంలోని శ్రీ వివేకానంద స్కూల్ విద్యార్థులు సైన్స్ ఎగ్జిబిషన్‌లో ప్రదర్శించేందుకు కొత్తగా స్నేక్ స్టిక్ కనుగున్నారు. ఈ కర్ర రైతుల కోసమని ఆవిద్యార్థులు తెలిపారు. 8వ తరగతికి చెందిన పూజశ్రీ, రిషిత, వెఘశ్రీ ఈ కర్రను తయారు చేశారు. ఈ సందర్భంగా ఆ చిన్నారులు ఈ కర్ర యొక్క విశిష్టత గురించి తెలియజేశారు. ఈ కర్రకు మధ్యలోలైటు వుంటుందని అది దారి చూపి స్తుందని అన్నారు. ఈకర్రచిన్నగా వైబ్రెషన్ వస్తుందని వారు తెలిపారు. ఈ కర్రఏదైనా పాము ను, లేదా ఏదైనా విష జీవిని తగలగానే అవి కర్ర వైబ్రషన్‌కి పారిపోతాయని వారు తెలిపారు. అలాగే కర్రకు ఒక మాత్ర కూడా ఉంటుందని తెలిపారు. పొరపాటున ఏదైనా పాము కరిస్తే ఆ మాత్ర మింగితే గంట వరకు ప్రమాదం ఉండదని వారు తెలిపారు. ఈకర్ర ఒక ప్రత్యేక సౌండ్ కూడా ఉంటుందని వారు తెలిపారు. క్రరను పరిశీలించిన ఎంఇఒ-2 రత్నం, పాఠశాల కరస్పాండెంట్ రామసుబ్బారెడ్డి ఆ విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. రైతులకు ఈకర్ర (స్నేక్‌స్టిక్) ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు.

మసీదులను పరిశుభ్రంగా ఉంచండి

బుచ్చి ఫిబ్రవరి 28 ప్రభాతవార్త రంజాన్ మాసం ప్రారంభం సందర్భంగా ప్రతి రోజు పట్టణంలోని మసీదులను శుభ్రపరచాలని వైస్ చైర్‌పర్సన్ పఠాన్ నస్రీన్, కౌన్సిలర్ రహమత్, టిడిపినాయకులు పఠాన్ మహబూభాషా కమీషనర్ బాలకృష్ణను కోరారు. ఈ సందర్భంగా ఆయనకు వినతి పత్రం అందజేశారు. ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళీ సూచనల మేరకు కమీషనర్‌కి వినతిపత్రం అందించినట్లు వారు తెలిపారు.

అక్రమంగా తెల్లరాయి తరలిస్తున్న వాహనాలు పట్టివేత

సైదాపురం, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా తెల్లరాయి తరలించేందుకు సిద్ధంగా ఉన్న వాహనాలను సైదాపురం పోలీసులు దాడులు నిర్వహించి టిప్పర్‌ను, జేసీబీని శుక్రవారం పట్టుకున్నారు. సైదాపురం ఎస్సై కాంతి కుమార్ వివరాల మేరకు.. మండల పరిధిలోని గులించర్ల గ్రామ సమీపంలో ఉన్న రామ్‌గోపాల్‌రెడ్డికి చెందిన యార్డు నుంచి ఎటువంటి అనుమతులు లేకుండా తెల్లరాయి తరలిస్తున్నారని వచ్చిన సమాచారం మేరకు వెంటనే తన సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా జేసీబీ సహాయంతో టిప్పర్‌కు తెల్లరాయి లోడింగ్ చేస్తుండగా పట్టుకోవడం జరిగిందన్నారు. దీంతో జేసీబీని, టిప్పర్‌ను సీజ్ చేసి పోలీసు స్టేషన్‌కు తరలించడం జరిగిందని తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన అన్నారు. మండలంలో ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా తెల్లరాయి ఖనిజాన్ని తరలిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఆయన వెంట రైటర్ నరేష్, భాషా తదితరులు ఉన్నారు.

వైద్యఖర్చులకు ఎమ్మెల్యే ఆర్థిక సహాయం

బుచ్చి ఫిబ్రవరి 28 ప్రభాతవార్త బుచ్చిరెడ్డిపాళెం పట్టణానికి చెందిన షేక్ వహీబ్ బ్లడ్ షుగర్ క్యాన్సర్‌తో బాధపడుతున్నారని స్థానిక ప్రజాప్రతినిదులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొని వెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి వైద్య ఖర్చుల నిమిత్తం సహాయాన్ని అందించారు. ఈమేరకు వైస్ చైర్‌పర్సన్ యరటపల్లి శివకుమార్‌రెడ్డి, కౌన్సిలర్ రహమత్, టిడిపి నాయకులు పఠాన్ మహబూభాషా ,వహాబ్ కూతురికి నగదు అందజేశారు.

కలెక్టరేట్‌లో కారుణ్య నియామకాలు

నెల్లూరు కలెక్టరేట్ ఫిబ్రవరి 28, ప్రభాతవార్త ప్రభుత్వశాఖలో పని చేస్తూ మరణించిన ఉద్యోగివారసులకు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ బాధితులకు ఉద్యోగాలు ఇస్తూ జిల్లా కలెక్టర్ ఆనంద్ ఉత్తర్వులు జారీ చేశారు. భాగంగా ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని సూళ్లూరుపేటలో సాంఘిక సంక్షేమ శాఖ హాస్టల్లో కామాటిగా పని చేస్తూ మరణించిన ఉద్యోగి కుమార్తె వి.లక్ష్మికి ఆఫీస్ సబార్డినేట్‌గా పశు సంవర్ధకశాఖలో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు బాధిత కుటుంబానికి చెందిన కూర పాటి సుబ్రహ్మణ్యంకు జూనియర్ అసిస్టెంట్‌గా రెవిన్యూ శాఖలో పోస్టింగ్‌ఇచ్చారు. శుక్రవారం కలెక్టరేట్లో వీరికి జిల్లా రెవెన్యూ అధికారి ఉదయభాస్కరరావు కలెక్టరేట్ పరిపాలనాధికారి తుమ్మ విజయకుమార్‌లు నియామక పత్రాలు అందజేశారు.

పరిశ్రమల ఏర్పాటుకు అనుమతులు మంజూరు

నెల్లూరు, కలెక్టరేట్ ఫిబ్రవరి 28, ప్రభాతవార్త జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు జాప్యం లేకుండా అనుమతులను మంజూరు చేయాలని జాయింట్ కలెక్టర్ కార్తీక్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో జిల్లా పరిశ్రమలు ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమావేశం నిర్వహించారు. జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు వచ్చిన దరఖాస్తుల పురోగతి, పిఎం ఈజిపి రుణాల మంజూరు, క్లస్టర్ డెవలప్‌మెంటు ప్రోగ్రాం మొద్దలైన అంశాలను జిల్లా పరిశ్రమలశాఖ జిఎం ప్రసాద్ వివరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఏర్పాటవుతున్న పరిశ్రమలకు సంబంధించి అన్ని అనుమతులను ఆయాశాఖల అధికారులు సత్వరమే మంజూరు చేయాలన్నారు. పరిశ్రమల ఏర్పాటుకు సంబంధించి వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి నిర్దిష్ట గడువు కంటే ముందుగా అనుమతులు ఇవ్వాలన్నారు. పరిశ్రమల ఏర్పాటుకు భూసేకరణ ప్రక్రియను వేగవతంగా పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. గోల్డ్ క్లస్టర్ ఏర్పాటుకు సంబంధిత నిర్వాహకులు ముందుకు రానందున ప్రభుత్వ ఆదేశాల మేరకు రద్దు చేస్తున్నట్లు తెలిపారు. ప్రింటింగ్ క్లస్టర్ నిర్వాహకులు మల్లికార్జున్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, కేశవరావు తదితరుల విజ్ఞప్తి మేరకు ప్రింటింగ్ క్లస్టర్ ఏర్పాటుకు ఇదివరకే ఆమంచర్ల వద్ద కేటాయించిన భూమికి బదులు కేకే గుంట, అనంతవరం వద్ద ఏపీఐఐసీ ఆధ్వర్యంలో వున్న భూమిని పరిశీలించి కేటాయించాలని ఏపీఐఐసీ అధికారులకు సూచించారు. చిన్న, మధ్యతరగతి పరిశ్రమలను ప్రోత్సహించేందుకు పిఎంఈజిపి రుణాలను విరివిగా మంజూరు చేయాలని సూచించారు. ఏపీఐఐసీ ఆధ్వర్యంలో జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటుకు ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చిందని, ఆ మేరకు అనువైన స్థలాలను ఎంపిక చేసి నివేదిక పంపాలని ఏపీఐఐసి అధికారులను ఆదేశించారు. నారంపేట మెగా ఇండస్ట్రియల్ పార్క్ వద్ద విద్యుత్, తాగునీరు ఏర్పాటుకు సత్వర చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఎపిఐఐసి జడ్ ఎం శివకుమార్, డిప్యూటీ జోనల్ మేనేజర్ సురేష్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్‌రెడ్డి, ఎల్‌డిఎం శ్రీకాంత్ ప్రదీప్, ఇరిగేషన్ ఎస్ఈ దేశ్‌నాయక్, డిటిసి చందర్, ప్రింటింగ్ క్లస్టర్ నిర్వాహకులు బూదూరు మల్లికార్జున్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, కేశవరావు, కమిటీ సభ్యులు ఎపికె రెడ్డి, ఒమ్మిన సతీష్ పాల్గొన్నారు.

రథోత్సవంలో జిల్లా అధికారులు

కొడవలూరు, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త: మండలం గండవరం క్షేత్రంలో వెలసి అన్న శ్రీగంగా సమేత ఉదయ కాళేశ్వర స్వామి ఆలయ కమిటీ, ఆధ్వర్యంలో రథోత్సవం కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహిం చారు. ఉదయం స్వామివారికి విశేష పూజలు, నిర్వహించడంతో భక్తులు వేల సంఖ్యలో పాల్గొని రథోత్సవాన్ని తిలకించిపోయారు. సాయంత్రం స్వా మి వారికి వివిధ రకాలతో పూజకా ర్యక్రమం ఏర్పాటుచేసి, తెప్ప ఉత్స వం అత్యంత వైభవంగా నిర్వహిం చారు. రథం ఉత్సవములో అడుగడు గునా మహిళా భక్తులు స్వామి అమ్మవార్ల దర్శనం కోసంవేరే సంఖ్యలో పాల్గొన్నారు వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా మౌలిక సదుపాయాలను ఆలయ కమిటీ సభ్యులుకల్పించారు. అదేవిధంగా భక్తు లకు ఇలాంటి ఇబ్బంది లేకుండా మౌలిక సదుపాయాలను కనిపించడం జరి గిందని ఆలయ కమిటీ నిర్వహణ అధికారి బండి శాంతయ్య, ఆలయ కమిటీ సభ్యులు స్థానిక సీఐసురేంద్రబాబు, కొడవలూరు, విడవలూరుఎస్సైలు, పి.నరే ష్, కోటిరెడ్డి, గట్టి బందోబస్తు డి.ఎస్.పి ఆదేశాల మేరకు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాలకు ఉభయకర్తలుగా శ్రీనివాసులురెడ్డి, టీవీవసంత్ కుమార్‌రెడ్డి, డాక్టర్‌రాజశేఖర్, అరుణ, కొల్ల శ్రీనివాసులు నాయుడు, భువనేశ్వరి, జగన్మోహన్‌రెడ్డి, ఆదిలక్ష్మమ్మ వ్యవహరించారు. ఆలయ నిర్వహణ అధికారి బండి శాంతయ్య, పాలక మండలి సభ్యులు పాల్గొన్నారు.

కోవూరు నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలి

కోవూరు ఫిబ్రవరి 28 ప్రభాతవార్త : కోవూరు నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక నిధులు కేటాయించాలని ఐటీ , విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి తీసుకెళ్లారు. ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జరిగిన తొలి పూర్తిస్థాయి బడ్జెట్ సమావేశంలో కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి మంత్రి నారా లోకేష్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమె కోవూరు నియోజకవర్గాంలోని పాఠశాలల అభివృద్ధి, తరగతి గదుల పెరుగుదల, డిజిటల్ క్లాస్ రూమ్‌లు, ల్యాబ్ సదుపాయాలు , ఆట స్థలాల నిర్మాణాలపై మంత్రితో చర్చించారు. అదేవిధంగా విద్యార్థులకు సమర్థమైన మౌలిక సదుపాయాలు క్రీడా మైదానాలు, శిక్షణా కేంద్రాలు అవసరమని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. అభ్యర్థనలను మంత్రి సానుకూలంగా సమీక్షించి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారన్నారు.

విద్యార్థులకు బహుమతులు అందజేసిన లయన్స్‌క్లబ్ బుచ్చిరెడ్డిపాళెం వారు

బుచ్చి ఫిబ్రవరి 28 ప్రభా తవార్త బుచ్చిరెడ్డిపాళెంలోని శ్రీగోపాల కృష్ణయ్య స్కూల్‌లో జాతీయ సైన్స్‌దినోత్సవం సందర్భంగా లయన్స్‌క్లబ్ బుచ్చిరెడ్డిపాళెం విద్యార్థులకు బహుమతులు అందజేశారు. లయన్స్‌క్లబ్ ప్రెసిడెంట్ తిరివీధి సుబ్రమణ్యం, పాస్టు ట్రెజరర్ టి.మురళీకృష్ణ, ట్రెజరర్ ఎస్.వి నాగేశ్వరరావు తదితరులున్నారు.

నేటి ఉదయం నుంచి పెన్షన్ల పంపిణీ ప్రక్రియను ప్రారంభించండి : అదనపు కమిషనర్ వై.ఓ నందన్

నెల్లూరు కార్పొరేషన్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా అందజేస్తున్న ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ ప్రక్రియను నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలోని ప్రతి ఒక్క వార్డు సచివాలయ పరిధిలో శనివారం ఉదయం 7 గంటల నుంచి ప్రారంభించాలని అదనపు కమిషనర్ వై ఓ నందన్ ఆదేశించారు. ఈ మేరకు శుక్రవారం వార్డు సచివాలయ కార్యదర్శులు, జోనల్ ఇన్చార్జిలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి ఆయన మాట్లాడారు. ప్రతి ఒక్క పెన్షన్ దారుని సహృదయంగా స్వాగతించి, ముఖ్యమంత్రి మాట్లాడిన 20 సెకండ్ల మెసేజ్ ను వారికి వినిపించాలని సూచించారు. ఐ.వి.ఆర్ ఫోన్ కాల్ ద్వారా పెన్షన్ దారుల అభిప్రాయ సేకరణలో వారు తెలియజేసే సంతృప్తి స్థాయిని పరిగణలోకి తీసుకుంటారని, కావున పెన్షన్ లబ్ధిదారులతో వినయపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు. 26 మంది జోనల్ ఇన్చార్జీలు తమకు కేటాయించిన సచివాలయాలలో ఉదయం ఏడు గంటల నుంచి పెన్షన్ పంపిణీ ప్రక్రియ ప్రారంభమయ్యేలా ప్రత్యక్షంగా పర్యవేక్షించాలని ఆదేశించారు. 300 మీటర్ల దూరానికి పైన ఉన్న గృహాలకు చేరుకోలేని కారణాలను యాప్ లో ఎంచుకొని అప్లోడ్ చేయాలని సూచించారు. పెన్షన్ యాప్ కొత్తగా అప్డేట్ అయి ఉన్నందున ప్రతి ఒక్కరు యాప్ ను అప్డేట్ చేసుకుని పంపిణీ ప్రక్రియలో పాల్గొనాలని అదనపు కమిషనర్ ఆదేశించారు. అదేవిధంగా గ్రామ సచివాలయం వార్డు సచివాలయం విభాగం ఆధ్వర్యంలో వార్డు సచివాలయ కార్యదర్శులకు నిర్దేశించిన వివిధ రకాల సర్వేలను తప్పనిసరిగా ప్రతి ఒక్క వార్డు సచివాలయ కార్యదర్శి విజయవంతంగా పూర్తి చేయాలని అదనపు కమిషనర్ ఆదేశించారు. డప్పు కళాకారుల వివరాలను వెల్ఫేర్ కార్యదర్శులు ప్రత్యేకంగా సేకరించి నివేదికలను ఉన్నతాధికారులకు అందజేయాలని సూచించారు. సర్వే నిర్వాహణలో ప్రతి ఒక్క కార్యదర్శి గడువు గడపకు తిరిగి సర్వే ఆవశ్యకతను ప్రజలకు వివరించి సమగ్రమైన వివరాలను సేకరించాలని అదనపు కమిషనర్ ఆదేశించారు.

కిలాడీ లేడీల అరెస్టు : మహిళలు అప్రమత్తంగా ఉండాలి

కోవూరు ఫిబ్రవరి 28 ప్రభాతవార్త: కోవూరులోని పాటూరురోడ్డులో గురువారం సాయంత్రం నెల్లూరు టైలర్స్ కాలనీకి చెందిన టి. వాసుకి, మూలాపేటకుచెందినడి. జీవితలు, ఏ. సతీష్‌కుమారి అనే ఆమె కళ్లల్లో కారం కొట్టి బంగారు చైన్ అపహరించుకుపోయిన కేసులో వారిరువురిని స్థానికుల సాయంతో పట్టుకుని కోవూరు పోలీసులకు అప్పగించారని, ఈ మేరకు వారిపై కేసు నమోదు చేసి శుక్రవారం కోర్టులో హాజరు పరచడం జరిగిందని కోవూరు ఎస్సై రంగనాథ్ గౌడ్ తెలిపారు. ఈ మేరకు స్టేషన్‌లో ఆయన మాట్లాడుతూ నెలూరుకు చెందిన వీరిరువురు తాము చేసిన అప్పులు తీర్చుకునేందుకు యూట్యూబ్‌లో క్రైమ్ వీడియోలను సెర్చ్ చేసి దొంగతనాలు చేయాలని నిర్ణయించుకున్నారన్నారు. ఈ మేరకు గురువారం సాయంత్రం కోవూరు పాటూరు రోడ్డులో ఏ. సతీష్‌కుమారి అనే ఆమె తమ ఇంటి ముందు మనవడిని ఆడించుకుంటూ ఉండగా వాసుకి, జీవితలు బుర్కా వేసుకుని ఆమె దగ్గరకు స్కూటీలో వచ్చి ఇళ్లు కావాలని అడిగారన్నారు. ఆమె ఇక్కడ ఖాళీలు లేవని చెప్పగా మంచినీరు ఇవ్వమని ఆమెను అడిగారు. ఆమె లేచే లోగా ఆమె కళ్లల్లో కారం కొట్టి ఆమె మెడలో ఉన్న రెండు లక్షల విలువ చేసే సరుడును లాక్కుని స్కూటీలో పారిపోయిరని, స్థానికుల సహాయంతో వారిని పట్టుకుని పోలీసులకు అప్పగించగా.. వారి వద్ద నుంచి సరుడును, నేరానికి ఉపయోగించిన స్కూటీని, రెండు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఈ కేసు విషయంలో ప్రత్యేకంగా దృష్టి పెట్టిన ట్రైనీ డీఎస్పీ ఏ. శవప్రియ, కోవూరు ఎస్సై రంగనాథ్ గౌడ్, కోవూరు క్రైం పార్టీ సిబ్బందిని నెల్లూరు డీఎస్పీ శ్రీనివాస్ అభినందించి రివార్డుల కొరకు సిఫార్సు చేశారు.

2 దశాబ్దాల చరిత్రలో వివేకానంద ఇంగ్లీషు మీడియం స్కూల్

బుచ్చి ఫిబ్రవరి 26 ప్రభాతవార్త బుచ్చిరెడ్డిపాళెం నగర పంచాయితీలోని వివేకానంద స్కూల్‌లో కరస్పాండెంట్ రామసుబ్బారెడ్డి నేతృత్వంలో సైన్స్ ఫేర్ పెద్దఎత్తున నిర్వహించారు. ఈకార్యక్రమాన్ని ఎంఇ ఒ-2 రత్నం ప్రారంభించారు. విద్యార్థులు వంద ప్రాజక్టులు పైన తయారు చేయగా వాటన్నింటిని ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంఇఒ మాట్లాడుతు ఈ పాఠశాల 30 సంవత్సరాల క్రితం ప్రారంభించడం జరిగింది. గత 20 సంవత్సరాల నుండి సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించడం అభినందనీయమని అన్నారు. సుమారు 3 వందల మంది విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు ఈ ప్రయోగాలను పరిశీలించి విద్యార్థులను అభి నందించారు. గతంలో కూడా తమ పాఠశాలనుండి అనేకఅవార్డులు సాధించినట్లు రామసుబ్బారెడ్డి తెలిపారు.

వైభవంగా డాక్టర్‌కిషోర్స్‌రత్నం సమ్మవ వార్షికోత్సవ వేడుకలు

నెల్లూరు, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త-విద్య డాక్టర్ కిషోర్స్‌రత్నం పాఠశాలల సప్తమ సంస్కృతి వార్షికోత్సవ వేడుకలను శుక్రవారం నగరంలోని స్థానిక ఐఎం ఈ హాలులో వైభవంగా నిర్వహించారు. ప్లేక్లాస్, యూకేజీ, చిన్నారులు సాంప్రదాయ దుస్తుల్లో ప్రదర్శించిన భారతీయ సాంస్కృతిక కార్యక్రామలు అందరిని విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ వేడుకలను విద్యాసంస్థల జిఎం రామూర్తి నాయుడు జ్యోతి ప్రజ్వలన గావించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు దేశంలోని వివిధ నాల్యరీతులైన భరతనాట్యం, కూచుపూ డి, మోహినీయాట్టం, మెదలైన 58నృత్యాలతో తమ విద్యార్థులు ప్రదర్శనను ప్రదర్శించటం గర్వకారణమన్నారు. తమ విద్యాసంస్థల డైరెక్టర్స్ డాక్టర్ కృష్ణకిషోర్, వాసంతి కిషోర్‌లు సాంస్కృతి , సాంప్రదాయలు, వస్త్రదారణలకు సాంప్రదాయాలకు ఎక్కువగా విలువనిస్తారని ,వారి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాలను నిర్వహించటం జరిగిందన్నారు. ఇటువంటి కార్యక్రమాల నిర్వహణతో విద్యార్థులకు శ్రాస్తీయనృత్యం పట్ల మక్కువ పెరుగుతుదన్నారు. మన సంస్కృతి ,సాంప్రదాయలను బావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఏఓ తుమీనా, వాణి , నునీల్, ఖానీం, వేనేజర్లు రాజేష్ , అజయ్‌సింగ్, ప్రదానోపాధ్యాయురాలు కళ్యాణి, రోహిణి, ప్రమకుమార్, రాధాకృష్ణ పాల్గొన్నారు.

కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన సయ్యద్ తహసిన్ ఇంతియాజ్

అభినందనలు తెలిపిన రూరల్ ఎమ్మెల్యే, కమిషనర్ సూర్యతేజ ,రాష్ట్ర వక్ఫ్‌బోర్డుచైర్మన్, టిడిపి సీనియర్ నాయకులువేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి

నెల్లూరు కార్పొరేషన్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త: నెల్లూరు కార్పొరేషన్ డిప్యూటీ మేయర్‌గా కార్పొరేటర్ సయ్యద్ తహసీన్ ఇంతియాజ్ కార్పొరేషన్ కార్యాలయంలోని ఆమె ఛాంబర్ శుక్రవారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి , కమిషనర్ సూర్యతేజ ,రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ ,తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు విజయభాస్కర్‌రెడ్డి లతో పాటు ఇతర ముఖ్య నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా తహసీన్ను పలువురు శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు . ముఖ్య అతిథులు మాట్లాడుతూ రాష్ట్ర పురపాలక శాఖ మంత్రిడాక్టర్ పొంగూరు నారాయణ నేతృత్వంలో నెల్లూరు నగరం అభివృద్ధికి నిర్వచనం గా మారింది అన్నారు .నేడు డిప్యూటీ మేయర్ గా పదవి బాధ్యతలు చేపట్టిన తహసీన్ అందరిసమన్వయంతో నెల్లూరును మరింత సుందరంగా తీర్చిదిద్దాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ చాట్ల నరసింహారావు, 14డివిజన్ కార్పొరేటర్ కర్తం ప్రతాప్ రెడ్డి, ఐదో డివిజన్ కార్పొరేటర్ ఓబిలి రవిచంద్ర, పదహారు డివిజన్ కార్పొరేటర్ వేనాటి శ్రీకాంత్‌రెడ్డి, 47వ డివిజన్ కార్పొరేటర్ పొట్లూరి రామకృష్ణ టిడిపి మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు మైనుద్దీన్, సయ్యద్ సమీర్, ముజీబ్, ఉస్మాన్, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

నగరంలో అట్టహాసంగా టైలర్స్‌డే వేడుకలు

నెల్లూరు, ఫిబ్రవరి28 ప్రభాతవార్త-విద్య జిల్లా టైలరింగ్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం నగరంలోని స్థానిక మినిబైపాస్‌లోని జిపిఆర్ కళ్యాణమండపంలో టైలర్స్‌డే వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు. తొలుత స్థానిక రిడ్జ్ సెంటర్‌లో అసోసియేషన్ జెండాను సభ్యులు ఆవిష్కరించి నినాదాలు చేశారు. అనంతరం ర్యాలీగా జిపిఆర్‌కు చేరుకున్నారు. ఈ వేడుకల్లో ముఖ్యఅతిథిగా అసోసియేషన్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు బి.శ్రీనివాసులు పాల్గొని మాట్లాడారు. టైలర్స్ సంక్షేమమే లక్ష్యంగా టైలర్స్‌డే ఆవిర్భవించిందని, ఈ లక్ష్యసాధనకు అనుగుణంగా నూతనంగా ఏర్పడిన కమిటీలు కృషిచేయ్యాలని పిలుపునిచ్చారు. తమ అసోసియేషన్‌ను స్థాపించిన నాటి నుండి అనేక ఒడిదుడుకులను ఎదుర్కొని బలమైన సంఘంగా ఏర్పడేదుంకు ఎంతగానో పాటుపడ్డామన్నారు. వయస్సు, ఆరోగ్య కారాణాల దృష్ట్యా స్వచ్ఛందంగా ఈ బాధ్యతలను నుండి తప్పుకోవాలని నిర్ణయించుకున్నామన్నారు. అందరూ తమ నిర్ణయాన్ని స్వాగతించాలని కోరారు. అసోసియేషన్ జిల్లా కార్యదర్శి పసుపులేటి యానాదయ్య మాట్లాడుతు తమ అసోసియషన్‌ను 1965 లో స్థాపించిన నాటి నుండి ఎందరో అసోసియేషన్ అభివృద్ధి కోసం కృషిచేవారని, వారి సేవలు మరువలేమని కోనియాడారు. కష్టపడిన వారికి అసోసియేషన్‌లో ఎల్లప్పుడు సముచిత స్థానం దక్కుతుందన్నారు. రాష్ట్రంతోపాటూ జిల్లాలో టైలర్స్ అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని, దీనిని నివారించి టైలర్స్‌ల అభ్యుతని కోసం ప్రభుత్వం ప్రతి టైలర్ షాపుకు 200 యూనిట్లఉచిత విద్యుత్‌ను అందించాలని, నైపుణ్యశిక్షణ సంస్థ కార్యాలయం కోసం స్థలాన్ని ఇవ్వాలన్నారు. 45 ఏళ్ల తరువాత దృష్టి లోపం వచ్చిన కార్మికులకు ప్రత్యేక పెన్షన్ విధానాన్ని అమలు చేయ్యాలని కోరారు. టైలర్స్ రాష్ట్ర ఫెడరేషన్‌ను పునరుద్ధరించటం ద్వారా తమ సమస్యలను నేరుగా ప్రభుత్వానికి విన్నవించే అవకాశం ఉంటుదన్నారు. న్యాయపరమైన